# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం మంత్రి నాదెండ్ల


విజయవాడ | సంపుటి:14 | సంచిక:04 | మంగళవారం | మే 06, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# ఈ రాష్ట్రం ఎటు పోతుందో...?


-ఐఎఎస్, ఐపీఎస్ లు జైళ్లకు వెళుతుంటే...
-ప్రజాస్వామ్యం అపహాస్యం కాదా!
-ఛీఫ్ లిక్కర్ లో ఇన్ని చీఫ్ పనులు చేసారా...
-కాదంబరి కథలో కటకటాల్లోకి మాజీ ఇంటెలిజెన్స్ డిజి ..
-సీరియల్ లో ఐజి క్రాంతిరానా తాతా, డిఐజి విశాల్ గున్నీ..
-మరో ఐపీఎస్ పివి సునీల్ కు తప్పని తిప్పలు
-మరో ఐపీఎస్ కొల్లి రఘురామిరెడ్డి కి కూడా ఉచ్చు తప్పదేమో...
-సస్పెన్షన్ లో మరో ఐపీఎస్ సంజయ్
-ఐఎఎస్ వరుసలో మాజీ ఐఎఎస్ ధనుంజరెడ్డి..

-రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ,మాజీ సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి కి బిగుస్తున్న ఉచ్చు...
-రాప్తాడు మాజీ ఎమ్మెల్యే అరెస్ట్
వ్యవహారం లో బలి అయ్యేదెవరు..
-అసలు ఉద్యోగం లోఉండే దెవరు.. ఊడేదెవరు...
-రెడ్ బుక్ ఉచ్చులో చిక్కుకున్న దెంత మంది...

-నాయకుల నాట్యంలో నాశనం అయ్యిందెవరు.. అయ్యేదెవరు...?



-ఎవరి బ్రతుకులకోసం ఈ దిగజారుడు వ్యవహారాలు
-నేటి బ్రతుకులను చూసి నవ్విపోతుంటే...













-ఈ తప్పు అధికారులదా... ప్రభుత్వాలదా..
-నాయకుల అడుగులకు మడుగులు వత్తడంతోనే ఇలా అవుతుందా..!

-పదవుల కోసం ఇన్ని పొరపాట్లు చేస్తారా...

(రామమోహన్ రెడ్డి)

"సీకటమ్మ సీకటి ముచ్చటైన సీకటి
యచ్చనైన ఊసులెన్నో రెచ్చగొట్టు సీకటి
నిన్ను నన్ను రమ్మందికన్నుగొట్టి సీకటి
ముద్దుగా ఇద్దరికే ఒద్దికైన సీకటి
పొద్దు పొడుపేలేని సీకటే ఉండిపోని
మన మధ్య రానీక లోకాన్ని నిద్దరోని
రాయే రాయే రామసిలక
సద్దుకుపోయే సీకటెనక
నమ్మకు నమ్మకు ఈ రేయిని
కమ్ముకు వచ్చిన ఈ మాయని
కన్నులు మూసిమత్తులోన
మెత్తగా తోసినీ కన్నులు
మూసిమత్తులోన మెత్తగా
తోసికలలే వలగా విసిరే చీకట్లను
వెన్నెలలోని మసకలలోనే
మసలును లోకం అనుకోకు
రవి కిరణం కనబడితే
తెలియును తేడాలన్ని
ఆకాశం తాకే ఏ మేడకైనా
ఆధారం లేదా
ఈ నేలలోపుడమిని చూడని కన్ను
నడపదు ముందుకు ని
న్నునిరసన చూపకు


మిగతా 2లో


# ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే

**-పనుల కోసం ప్రజలు కార్యాలయాలకు వచ్చే పరిస్థితి కల్పించకూడదు**
**-వాట్సాప్ గవర్నెన్స్ వినియోగిత పెరగాలి**
**-వర్క్‌ఫ్రం హోం ఉద్యోగాల కల్పన వేగవంతం చేయాలి**
**-ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు**


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండకూడదని, ప్రభుత్వ సేవలన్నీ పౌరులకు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కార్యకలాపాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలు ప్రభుత్వం నుంచి అన్ని సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృతంగా దీని గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అన్ని సేవలు కూడా ప్రజలు ఎలాంటి అవరోధాలు లేకుండా ఆన్‌లైన్‌లో పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ కూడా ఈ దిశగా తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలన్నారు. డేటా లేక్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. డ్రోన్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కల్పించాలని, ప్రజలు డ్రోన్ సేవలు విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.


మిగతా 2లో


## అకాల వర్షాలతో పంట నష్టపోయిన

# ప్రతి రైతును ఆదుకుంటాం




**-రేపు సాయంత్రంలోగా రైతులకు పరిహారం**
**-పిడుగుపడి మృతి చెందిన వారికీ సాయం**
**-రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి...కొనడం లేదనే మాట రాకూడదు**
**-విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి**
**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు**
**జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్...మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**-2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం**
**ప్రాథమిక నివేదిక అందించిన అధికారులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు.

జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లా డుతూ....రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.


మిగతా 2లో





## విజయవాడ - విశాఖపట్నం మధ్య ఉదయం విమాన సేవలు జూన్ 1 నుండి పునఃప్రారంభం


2


- కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు

# తెలంగాణ ఖ్యాతి విశ్వమంతా తెలియాలి

**-మిస్ వరల్డ్2025 పోటీలు అట్టహాసంగా జరగాలి**
**-భద్రతా అన్నది ఎక్కడా కూడా లోపించకూడదు**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ప్రజాభుమి ప్రధానప్రతినిధి,హైదరాబాద్:

మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు మూడు వేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కగా చిన్న పొరపాటు



లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు.


మిగతా 2లో


# కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి

**-అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలి**
**-రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలి**
**-పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నాయకులకు వైయస్ జగన్ ఆదేశం**




2

## కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ఫ్లెక్సీలు తొలగించాలి ఐఎస్ఎఫ్

ప్రజాభూమి పలాస;

పలాస మున్సిపాలిటీలో విచ్చలవిడిగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల పబ్లిసిటీ కొరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రామారావుకు ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా



కార్యదర్శి సిహెచ్ రవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని మండిప డుతున్నారు.

# ప్రతి రైతును ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి

పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 2,224 హెక్టార్లలో వరిపంట నష్టంఅకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు. 138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టంఅకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు.

అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు. ధాన్యం కొనలేదనే మాట రాకూడదురబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... .రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు. అధికారులు మాణవీయ కోణంతో పనిచేయాలివిపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్ధవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినందనఅకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

# ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే

మొదటిపేజీ తరువాయి

డ్రోన్‌ల ద్వారా ఎన్ని యూస్ కేసెస్ అందించగలమనేది ప్రజలకు వివరించి వారు ఆయా సేవలు పొందగలిగే ఏర్పాట్లు చేయాలన్నారు. యూస్ కేసెస్ అందించే సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో ఒక వర్క్‌షాపు పెట్టి ప్రభుత్వ శాఖలు, అధికారులకు కూడా దీనిపైన అవగాహన పెరిగేలా చేయాలని సూచించారు. దోమల నివారణకు పురపాలక శాఖ, ప్రజారోగ్య శాఖలు డ్రోన్‌లను ఎక్కువగా వినియోగించాలని సీఎం ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్క్‌ఫ్రం హోం కార్యక్రమం కూడా వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీన్ని నిరంతరం ప్రమోట్ చేస్తూ ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయే మూడు సంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు అందుబాటులోకి రాగలవు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించగలం, వారికి ఎలాంటి నైపుణ్యాలు అవసరమనేదానిపై సమగ్ర కసరత్తు చేయాలన్నారు. అవసరమైతే ఒక కన్సల్టెన్సీ కూడా నియమించుకోవాలని సూచించారు. వర్క్‌ఫ్రం హోం చేయడానికి అందుబాటులో ఉన్న మానవ వనరులకు నైపుణ శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ డేటా లేక్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 273 రకాల సేవలు అందిస్తున్నామని, జూన్ 12వ తేదీలోపు 370 నుంచి 380 సేవలను అందిస్తామని చెప్పారు. ఆర్టీజీఎస్‌లో అవేర్ హబ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను అధ్యయనం చేసి సేవలు అందజేస్తామని తెలిపారు. పిడుగులు, వర్షాలు, ఉష్ణోగ్రత, ఎండలు తదితర వాతావరణ పరిస్థితులు ఆయా ప్రాంతాల్లో ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. పిడుగుల గురించి ఒక గంట ముందే పౌరుల మొబైల్ ఫోన్లకు ఐవీఆర్ఎస్ వెళ్లేలా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించుకోబోతున్నట్లు చెప్పారు. పౌరులు ఫోన్ ఎత్తగానే ఏఐ ఆధారిత ఐవీఆర్ఎస్ హెచ్చరిక వారికి వెళుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, సమాచారశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రెవెన్యూ శాఖ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.<

## రోడ్లు బాగున్న దేశాన్నేఅభివృద్ధి చెందిన దేశంగా ప్రజలు భావిస్తారు: నితిన్ గడ్కరీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:

ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని అన్నారు. ఈ సందర్భంగా అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాకు ఎక్కువసార్లు రావడానికి తాను ఇష్టపడతానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నేఅభివృద్ధి చెందిన దేశంగా ప్రజలు భావిస్తారని తెలియజేశారు. అమెరికా ధనికదేశం కాబట్టి రోడ్లు బాగున్నాయనేది సరికాదని, రోడ్లు బాగున్నందునే అమెరికాను ధనిక దేశంగా భావిస్తున్నామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

# కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి

ప్రజాభుమి ప్రధానప్రతినిధి,తాడేపల్లి:

కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులను ఆదేశించారు. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పాలని, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. అందుబాటులో ఉన్న రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్యనాయకులతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలని కోరారు. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వైయస్ జగన్ అన్నారు. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కళ్లాల్లో, పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపారని, యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉందని తీవ్రంగా మండిపడ్డారు.

ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు పడ్డ వరి రైతులు.. ఈ రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారంటూ తన దృష్టికి వచ్చిన అంశాలను వైయస్ జగన్ పార్టీ నాయకులతో చర్చించారు. దీంతోపాటు పలు ఉద్యానవన పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి రైతులకు బాసటగా నిలవాలని, వారిని ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని వైయస్ జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు

# ఈ రాష్ట్రం ఎటుపోతుందో.....?

మొదటిపేజీ తరువాయి

నువ్వు ఏనాటికిపక్కవారి గుండెల నిండాచిక్కనైన వేదన నిండాఏ హాయి రాదోయి నీ వైపు పదుగురి సౌఖ్యం పండేదినమే పండుగ కాదానమ్మకు నమ్మకుఅరె నమ్మకు నమ్మకుఆహా నమ్మకు నమ్మకు ఈ రేయినిఅహ కమ్ముకు వచ్చిన ఈ మాయనికన్నులు మూసిమత్తులోన మెత్తగా తోసినీ కన్నులు మూసిమత్తులోన మెత్తగా తోసికలలే వలగా విసిరే చీకట్లనునమ్మకు నమ్మకు ఈ రేయినిఅరె కమ్ముకు వచ్చిన ఈ మాయని"అని రుద్రవీణ సినిమాలో ఎంతో చక్కగా ఆలపించిన అందమైన పాటలోని కొన్ని చరణాల భావం అర్థం చేసుకుంటే నేటి ఐఏఎస్, ఐపీఎస్ ల జీవితాలు కూడా జైల్లో ఎందుకు మగ్గే పరిస్థితి వచ్చిందో.. ఇక మీదట ఎందుకు రాబోతుందో కూడా కాస్త అవగతం అవుతుందనేది చెప్పక తప్పదం లేదు. నేడు నవ్యాంధ్రప్రదేశ్ లో నిత్యనూతనంగా మారుతున్న అధికారుల అరెస్ట్ ల పర్వాలు చూస్తుంటే ఆవేదన చెందాలా లేక ఆనందం వ్యక్తం చేయాలా అనే ప్రశ్నకు సమాధానం అనేది కాసింత ఆలోచింప జేస్తుంది. అవినీతిని అరికడుతున్నారా...లేక నాడు అన్యాయం చేశారనే దిశగా అడుగులు వేస్తున్నారా...లేక నాటి అంతులేని ఆవేదనకు తగిన చర్యలు చేపట్టారా అంటే అదికూడా సంక్లిష్టమైన ప్రశ్న గానే మిగిలిపోక తప్పదు.

అయితే ఇక్కడ అధికారుల అత్యుత్సాహం కూడా లేకపోలేదన్న సత్యం కూడా కొంత దాగిఉందని చెప్పాల్సిన పరిస్థితి దాపురించింది. తమ పదవుల కోసం తమ ప్రభువైన నాటిముఖ్యమంత్రి మెప్పు కోసం రాష్ట్ర ప్రయోజనాల కంటే వ్యక్తి పూజ లో నిమగ్నమయ్యారని తదనుగుణంగా నేడు ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని చెప్పాలి. ఇప్పటి వరకు జరిగిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అరెస్ట్ లు ఇక మీదట అరెస్ట్ కాబోతున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఆనాటి తీరు చూస్తే కొంత అసహనం వ్యక్తం చేయక తప్పని పరిస్థితి. నాటి వైసీపీ ఎంపి నేటి శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు వ్యవహారం నుంచి ముంబై నటి కాదంబరి కేసు విషయంలో ఐపీఎస్ అధికారులు దిగజారి ప్రవర్తించారా అంటే అవుననే సమాధానం వెలువడుతుంది.ఆ తరువాత నేడు తెరమీదకు వస్తున్న లిక్కర్ స్కామ్ లో ఏకంగా మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కూడామళ్లీ జైలు కూడు కొద్దో గొప్పో తినక తప్పదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదంతా కూడా రాజకీయ చదరంగంలో ఎవరికి వారు విచ్చలవిడి తనం ప్రదర్శించదడముతోనే అన్నది జగమెరిగిన సత్యం. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జరిగిన అవినీతి ఆరోపణల లో జైలు కెళ్లిన లిస్ట్ కంటే వైఎస్ జగన్ ప్రభుత్వ హయం లో జరిగిన అవినీతి ఆరోపణలలో జైలు కెళ్లే వారి జాబితా చాలా పెద్దదిగా ఉండటం విశేషం. గత సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ప్రభుత్వం చేపట్టిన తర్వాత పేద ప్రజల కు ఉచితాలు బాగా ఇచ్చామని దీనితో మరో ముప్పై ఏళ్ళు తమదే అధికారమని పదే పదే వైఎస్ జగన్ చెప్పడం ప్రతిపక్ష పార్టీకి ఎక్కడ కూడ అనువంత అవకాశం ఇవ్వకుండా ఉండటం తో ఈ అధికారులు కూడా అధికారం అన్నది శాస్వితమని భావించి అడ్డదిడ్డంగా వ్యవహరించడం కూడా నేటి ఈ పరిస్థితి దాపురించడం జరిగిందని చెప్పాలి. కలుషిత మైన రాజకీయ వ్యవస్థ లో ప్రజాస్వామ్య వ్యవస్థ అపహాస్యం అవ్వడమనేది ఎప్పుడు మొదలు కాబడిందో ఈ దేశంలో ఏ రాష్ట్రంలో దేని దౌర్భాగ్య పరిస్థితి నవ్యాంధ్రప్రదేశ్ లో చోటు చేసుకున్నాయని చెప్పాల్సి వస్తుంది.

ప్రజాజీవితం లో ప్రజాప్రయోజనాల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధులు ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ఎప్పుడు పనిచేయడానికి సిద్ధపడ్డారో అప్పుడే ప్రజాస్వామ్యమన్నది పరిహాసంగా మారింది. దేశంలో ను అత్యున్నత స్థాయి పరీక్షలు రాసి ఉన్నతమైన ఉద్యోగం లో ఉండి నేతల అడుగులకు మడుగులు ఒత్తి వారి మూతులు నాకడం మొదలు పెట్టారో అప్పుడే వారి గోతులు వారు తీసుకున్నారనేది నిత్య సత్యం. అధికార మధం అన్నది ఆశాశ్విత మన్నది ఆలోచన చేయక అడ్డదిడ్డంగా అన్యాయపు పనులు చేయడం మూలాన ఆ పనులు అప్పుడు న్యాయమని అనుకున్నా నేడు అన్యాయం గా అనిపించి అరెస్ట్ ల దాకా వెళ్లడం చూస్తే అధికారులు కూడా అనాలోచితంగా వ్యవహరించారని అనాల్సివస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో చెప్పిన విదంగా రెడ్ బుక్ లో ఇంకెన్ని పేజీలు మిగిలిఉన్నాయో తెలియదు కానీ ఈ రాష్ట్రం ఎటూ పోతుందా భవిష్యత్ పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో అన్న ఆలోచన చేయాలన్న అది సాధ్యం కాదని తెలుస్తోంది

## విజయవాడ - విశాఖపట్నం మధ్య ఉదయం విమాన సేవలు జూన్ 1 నుండి పునఃప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,

శ్రీకాకుళం




విజయవాడ మరియు విశాఖపట్నం మధ్య ఉదయపు విమాన సర్వీసులను జూన్ 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నం నగరం నుండి రాజధాని విజయవాడ ప్రాంతం మధ్య విమాన సర్వీస్ తిరిగి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుత షెడ్యూల్ ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలిగించేలా రూపొందించబడిందని తెలిపారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ ATR విమానం విమానం విజయవాడ నుండి ఉదయం 7:15 గంటలకు బయలుదేరి, ఉదయం 8:25 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది అని. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుండి ఉదయం 8:45 గంటలకు బయలుదేరి, ఉదయం 9:50 గంటలకు విజయవాడకు చేరుకుంటుంది అని తెలిపారు.ప్రాంతీయ విమాన కనెక్టివిటీని బలోపేతం చేయడం, అభివృద్ధి చెందుతున్న నగరాల మధ్య వేగవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడం తమ మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రయాణికుల అవసరాల ను దృష్టిలో పెట్టుకొని ఈ కీలక సర్వీసును తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు.

## ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# తెలంగాణ ఖ్యాతి విశ్వమంతా తెలియాలి

మొదటిపేజీ తరువాయి

పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులందరూ సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్డేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్ , లాడ్ బజార్‌తో పాటు తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్‌తో పాటు రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో, అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు.

అక్కడ భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

## భగీరథుని ఆశయ సాధన దిశగా కూటమి ప్రభుత్వం లిమంత్రి ఎస్. సవిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు





ప్రజాభూమిప్రతినిధి విశాఖపట్నం: వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఆదివారం విశాఖపట్నం జిల్లా గాజువాకలోని దుర్గనగర్ (71వ వార్డు)లి లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగీరథ మహర్షి విగ్రహాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ"ఇక్ష్వాకు వంశీయుడైన భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి రాష్ట్ర బీసీ సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిబద్ధంగా పని చేస్తోంది" అని అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ"భగీరథ మహర్షి వంటి మహనీయుని జయంతిని రాష్ట్రస్థాయిలో గాజువాకలో నిర్వహించుకోవడం గాజువాక ప్రజల గర్వకారణం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మొదటిసారిగా అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. బీసీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. అభివృద్ధి, గౌరవం రెండింటినీ అందించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని అన్నారు."సగర"గా గుర్తింపు కల్పించేందుకు చేసిన కృషిసగరులు, ఉప్పర్లు వర్గాలకు "సగర"గా అధికారిక గుర్తింపు ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లిన పల్లా శ్రీనివాసరావు , బీసీ శాఖ మంత్రిని ప్రత్యేకంగా కలుసుకుని జీవోలో మార్పు సాధించారు. దీని ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వర్గాలకు న్యాయం జరిగిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, బీసీ కార్పొరేషన్ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ డా. మల్లీ కార్జున రావు, కూటమి నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహా సంబరాలు గోడ పత్రిక ఆవిష్కరణ

## - తెలుగు బాష గొప్పతనం ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలి
## - నగర మేయర్ పీలా శ్రీనివాస్ రావు



ప్రజాభూమి ప్రతినిధివిశాఖపట్నం శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమాండ ప్రతాప్ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రామావతిల ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీల్లో ఏలూరు లో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సంబరాలకి సంబందించిన పోస్టర్ ను జీవియంసి మేయర్ పీలా శ్రీనివాస్ రావు సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషని కాపాడుకొనే ఇటువంటి సభా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. తెలుగు బాష గొప్ప తనం ఇటువంటి సంబరాలు ద్వారా ప్రపంచంలో అన్ని దేశాలు కు చాటి చెప్పాలన్నారు..చైర్మన్ డా. కత్తిమాండ ప్రతాప్ సేవలు చిరస్థాయుగా నిలిచిపోతాయన్నారు. గౌరవ అతిధి సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఒక కళా సంస్థ ఇంత పెద్ద ఎత్తున తెలుగు సంబరాలు ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు. అన్ని దేశాల్లో కూడా తెలుగు వారు ఎంతో అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాల్లో అందరు భాగస్వామ్యం కావాలన్నారు..కళావేదిక గౌరవ అధ్యక్షులు సత్తివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి కవులు రచయితలు ఆ సభకి తరలి రావాలని కోరారు.. ఈ కార్యక్రమం లో కళావేదిక కార్యదర్శి సత్యాడ నర్సింగ రావు, కళావేదిక సభ్యులు రత్నం రామ్ గోపాల్, పి ఆర్. ఓ ఇమంది నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో అరినే రాజేష్ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి కిర్లంపూడి కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామానికి చెందిన జగ్గంపేట నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అరినే రాజేష్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరినే రాజేష్ సేవలను గుర్తించి తుమ్మలపల్లి రమేష్ పూలమాలలతో సత్కరించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉలిసి అయిరాజ్,జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

## -40 మంది విద్యార్థులకు సువర్ణ భారతిలో ఉచిత విద్య -చిన్మయి సేవా ట్రస్ట్ ప్రతినిధి వెంకట్



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో అత్యధిక మార్కులతో అమృత ప్రథమ స్థానంలో నిలువగా మానస, ధనుశ్రీ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలబడ్డారు. ఆయా విద్యార్థినులకు సువర్ణ భారతి కళాశాల ఆధ్వర్యంలో నగదు బహుమతితో పాటు మెమెంటోలను అందజేసినట్లు చిన్మయి సేవా ట్రస్ట్ ప్రతినిధి వెంకట్ తెలిపారు. అదేవిధంగా టాలెంట్ టెస్టులు మొదటి 40 స్థానాల్లో ఉన్న విద్యార్థులకు హిందూపురం పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉచిత విద్య కు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతి కళాశాల చైర్మన్ నీలకంఠారెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ స్తూపం ఏర్పాటు -పార్టీ జెండాను ఆవిష్కరించిన నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటనలో భాగంగా మున్సిపల్ అధికారులు పట్టణంలోని రహమత్ పురంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్తూపాన్ని తొలగించారని వైకాపా నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే వైయస్సార్ స్థూపాన్ని రాత్రికి రాత్రి తొలగించారని వైకాపా నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోమవారం రహమత్ పుర సర్కిల్ లో గతంలో స్తూపం ఉన్న స్థానంలోనే నియోజకవర్గ సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో నూతనంగా స్థూపాన్ని ఏర్పాటు చేయించారు. అనంతరం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు జై జగన్, వైకాపా జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, మండల కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శక విచారణతో అర్జీలను పరిష్కరించండి

## - జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు మొత్తం 117 అర్జీలు- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విచారించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 117 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి అత్యధికంగా 41 అర్జీలు ఉన్నాయి. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 24, పోలీస్ శాఖకు 13, పంచాయతీరాజ్ శాఖకు ఏడు అర్జీలు అందాయి. డీసీహెచ్ఎస్, గృహ నిర్మాణం, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు మూడు చొప్పున, ఏపీఎస్ఆర్టీసీ, డీఆర్డీఏ, ఉపాధికల్పన, ఇరిగేషన్, సాంఘిక సంక్షేమ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వ్యవసాయం, ఏపీ ట్రాన్స్‌కో, ఆప్కోస్, బీసీ కార్పొరేషన్, పౌర సరఫరాలు, కోఆపరేటివ్ సొసైటీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, దేవాదాయ శాఖ, మత్స్య, అటవీ, గనులు, నైపుణ్యాభివృద్ధి, సర్వే విభాగాలకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తి ప్రధానమని పేర్కొన్నారు. జిల్లాస్థాయి అధికారులు పీజీఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సోమలమ్మ అమ్మవారి వార్షికోత్సవానికి, జాతరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం



ప్రజా భూమి జగ్గంపేట స్థానిక రాజమండ్రి రోడ్డు గవర్నమెంట్ హై స్కూల్ సోమాలమ్మ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి సప్తమ (7వ) వార్షికోత్సవ వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కు జగ్గంపేటలో గలఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత బాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు సోమలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు నిర్వహిస్తున్నామని 12వ తేదీ సోమవారం నాలుగు గంటల నుండి అమ్మవారి జాతర ప్రారంభమవుతుందని డీజే సౌండ్ బాక్స్ లతో, మిరిమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో, బాణాసంచా కాల్పులతో గరగల నృత్య ప్రదర్శన, చండా వాయిద్యములు, కాళికా నృత్య ప్రదర్శనలు, గోవిందా నృత్య ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా జరుగుతుందని 16వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమం వేలాది మందికి అన్న ప్రసాదం వితరణ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) సోమాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత్ బాబు, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, అన్నవరం రిటైర్డ్ పి ఆర్ ఓ తులారాము తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది

## రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో అకాల వర్షాలకు కల్లల్లో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో జగ్గంపేట మండలంలో అపార నష్టం కలిగిన ప్రాంతాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూతో కలిసి పర్యటిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా దళారులు వద్ద తక్కువ రేటుకే ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మీ వద్ద ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 250 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరారని అవసరం అయితే 350 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని మంత్రి అన్నారు. రెండు రోజులపాటు ఆగితే మీకు కనీస మద్దతు ధాన్యాన్ని కల్పించి కొనుగోలు చేస్తామని సంచులు కూడా అవసరమైన మేర అందిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు దారుణంగా విమర్శలు చేస్తున్నాయని గత ప్రభుత్వం కన్నా ఈ సంవత్సరం 11 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 11,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేమని అన్నారు. తడిసిన ధాన్యంపై సాయంత్రం నాలుగు గంటలకు ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్ష ఏర్పాటు చేసి దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## ఈ వారం అన్న క్యాంటీన్ దాత కాపవరపు నూకాపతి రావు



ప్రజా భూమి జగ్గంపేట స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ కాపవరపు సూర్యారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు టిడిపి నాయకులు కాపవరపు నూకాపతిరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు పిలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, మంగ రౌతు రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, దేగల సత్తిబాబు, కాపవరపు ప్రకాశరావు, పైలాశివరామకృష్ణ,రెడ్డి ఆంజనేయులు దుళ్ల అనిల్ కాపవరపు అప్పారావు, కాపవరపు రామాంజనేయులు, కాపవరపు నాగేశ్వరరావు, ఫీడ్ అసిస్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్ తో దిగివచ్చిన ప్రభుత్వం

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనేల చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే హామీ మేరకు విరమించిన ఏపీ ఆర్ సి ఎస్ ఆందోళన

## - ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు




ప్రజాభూమి జగ్గంపేట అకాల వర్షాలు వలన తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, దళారీ వ్యవస్థను అరికట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం కాట్రావులపల్లి లో నిన్న రైతులతో జరిగిన రాస్తారోకో ఆందోళన కార్యక్రమం తెలిసిందే. రెండో రోజు అనగా ఈ రోజు కూడా రైతులు ఏపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇంతలో మంత్రి నాదెండ్ల మనోహర్ , స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ , ప్రభుత్వ యంత్రాంగంతో కాట్రావులపల్లి గ్రామం చేరుకుని , రైతులను సందర్శించారు. ఎమ్మెల్యే గారు ఫోన్ ద్వారా అదే గ్రామంలోని మరొక ప్రాంతంలో ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తో ఫోన్లో చర్చలు జరిపి, రైతు సమస్యలను పరిష్కరిస్తామని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనేలా చర్యలు తీసుకుంటామని, ఆందోళన విరమించాలని కోరారు. ఎమ్మెల్యే హామీ మేరకు రైతులు ఆందోళన నిర్మించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టి, ఆరు కాలం కష్టపడి పండిస్తే మద్దతు ధర లేక నష్టపోతున్నారన్నారు. ఏదో విధంగా ఆయన కాడికి అమ్ముకుందామంటే మరోపక్క అకాల వర్షాలు వలన ధాన్యం తడిసి అమ్ముడు పోక అప్పుల పాలై రైతుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

ఎమ్మెల్యే గారి హామీ మేరకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు కేవలం సందర్శనకే పరిమితం అవ్వకుండా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరల రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రైతులకు అండగా నిలుస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హామీ మేరకు ఆందోళన విరమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, పిడిఎస్యు ( వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, జాను, సెబాస్టియన్ రైతులు సత్యనారాయణ, వీరస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు.

# వివిధ పరామర్శ కార్యక్రమాలలో పాల్గొన్న జ్యోతుల చంటిబాబు



ప్రజా భూమి జగ్గంపేట జగ్గంపేట నియోజకవర్గం లో పలు మండలాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలని అనారోగ్య తో ఉన్నవారిని పరామర్శించిన జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామం మాజీ కో ఆప్షన్ మెంబర్ బాబ్జి వారి కుటుంబాన్ని గుమ్మల దొడ్డి గ్రామం లో బోలా అబ్బులుని పదిలం అప్పారావు , మచ్చ మురళి షేక్ హాలీషా తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు .రంపయ రంపాలెం గ్రామ వాస్తవ్యులు కళ్ల సత్యనారాయణ వారి తల్లి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించారు కిర్లంపూడి మండలం గ్రామ వాస్తవ్యులు ఓబిలి శెట్టి వీర రాఘవరావు ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో అనేకమంది మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అభిమానులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు జడ్పిటిసి దాసరి రమేష్ సూర్య రెడ్డి దొడ్డ విజయ్ కాపవరపు సంజయ్ తదితరులు పాల్గొన్నారు



## దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల ప్రసాద్ ఈ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాభూమి, జీలుగుమిల్లి

దాసు సంక్షేమ సంఘానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పాములు ప్రసాద్ అన్నారు.మండల కేంద్రం జీలుగుమిల్లి నూతన దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల వర ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘ సమావేశం పాముల వరప్రసాద్ ఇంటి వద్ద పోలుకొండ నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వరప్రసాద్ మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మన సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యుల సహకారంతో శుభ అశుభ కార్యక్రమాలను అందరం చక్కగా నిర్వహించుకుందామని తెలిపారు. ఈ నూతన కమిటీలో కార్యదర్శిగా జెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా కోటపాటి రమేష్, ఉపాధ్యక్షులుగా పోలుకొండ నరసింహారావు, కోశాధికారిగా బట్టు లక్ష్మి తో పాటు మరో పదహారు మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంక్షేమ సంఘం ఏర్పాటుకు సహకరించిన పల్లం రవికుమార్ జంగారెడ్డిగూడెం, నేలటూరి సత్యనారాయణ ద్వారకాతిరుమల, కోరం నరేష్ అచ్చన్నపాలెం వారికి నూతన సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యుల బీర రవి, గడ్డం వీరబాబు, గెడ్డం జనార్ధన్, ఉర్ల బాబి, పోలుకొండ నాగు, గెడ్డం పండు, బట్టు గోపి, కోరం చెన్నకేశవులు, భూషి మధు, చెటగోపం నరసింహ, దాస్యం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేయడానికి నడుము బిగించిందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు మహేష్ కుమార్ అన్నారు.పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని అధికారులు నుండి అడిగి తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, చేయవలసిన పనులు వాటి లభ్యత పై ఆరా తీశారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, టైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## సాగుభూమి కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన దళిత కుటుంబం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



సాగు భూమి కోసం ఒక దళిత కుటుంబం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టింది. సంఘటనకు చెందిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బాషా రంపాలరాజు కుటుంబీకులు బుట్టాయిగూడెం పంచాయతీ మర్రిగూడెంలో తమకు చెందిన సాగు భూమిని పోలీసు,రెవెన్యూ శాఖ తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బుట్టాయిగూడెం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బాషా శ్యాంబాబు మాట్లాడుతూ తమ కుటుంబానికి మర్రిగూడెంలో సర్వే నెంబరు 415లో య. 10-58 సెంట్లు, సర్వే నెంబరు 416 లో య. 4-28 సెంట్లు, సర్వే నెంబరు 417/1లో య 8-50 సెంట్లు, మొత్తం య 23-36 సెంట్లు భూమి ఉన్నట్లు చెప్పారు.ఈ భూములోకి మర్రిగూడెం గ్రామస్తులు అక్రమంగా ప్రవేశించి, కర్రతో కత్తులతో తమపైకి అక్రమంగా దండెత్తి వస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ భూమిలో నుండి వెళ్లకపోతే చంపుతామని, ఇప్పటికి మూడుసార్లు తమపై దాడులు చేసినట్లు చెప్పారు. తమ పొలంలో ఉన్న జీడి మామిడి తోట, మామిడి తోటలో పనిచేస్తూ ఉండగా వచ్చి ఈ భూములు తమవని, భూములు ఖాళీ చేసి బయటకు పొమ్మని, తమపై దౌర్జన్యం చేసి, బెదిరించినట్లు చెప్పారు. 2002, 2006 లలో బుట్టాయగూడెం రెవెన్యూ అధికారులు భూమి పంచనామా నిర్వహించి తమకు స్వాధీనం చేశారని, అప్పటినుండి ఇప్పటి వరకు ఆభూమిలో తామే వ్యవసాయం చేస్తూ, జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. భూములకు సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని, ఈ భూములు తమ పూర్వీకుల నుండి సంక్రమించినవని చెప్పారు. తమభూములను తమకు అప్పగించేంతవరకు ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమపై దాడులు చేస్తున్న మర్రిగూడెం గ్రామస్తులపై శాఖా పరమైన చర్యలు తీసుకుని, తమ భూములు తమకు అప్పగించాలని అధికారులు కోరుతున్నట్లు తెలిపారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి...

### ఎకరాకు రూ.50 వేల నష్ట ప్రహారం చెల్లించాలి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారాన్ని తక్షణం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఈదురు గాలులు,ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షాల వలన ఉమ్మడి పశ్చిమ,తూర్పుగోదావరి జిల్లాలతో పాటు కృష్ణాజిల్లాలో అనేక చోట్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల టన్నుల ధాన్యం అకాల వర్షానికి తడిసిపోయిందని,ఈ నేపథ్యంలో తడిచిన,రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మామిడి, జీడి మామిడి, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పొగాకు తదితర పంటలకు కూడా నష్టం జరిగిందన్నారు.నష్టపోయిన రైతాగానికి తక్షణం పంటల భీమా పథకాన్ని అమలు చేసి నష్టపరిహారం చెల్లించాలన్నారు.పిడుగుపాటుల వలన ఏలూరు జిల్లాలో ఇద్దరు వ్యక్తులు మరణించారని, వారి కుటుంబాలకు తక్షణం రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, అనేక చోట్ల చెట్లు కూలిపోయాయని దీనివలన విద్యుత్తుకు అంతరాయం ఏర్పడిందన్నారు.ప్రభుత్వం వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టి విద్యుత్ ను నిరాటంకంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం రక్షణ స్పందించి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### ఎంపీ ని కలిసిన జనసేన నాయకులు, పేరంటాలపల్లి గ్రామస్తులు.

ప్రజాభూమి, వేలేరుపాడు



పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ను జనసేన నాయకులు పేరంటపల్లి నిర్వాసితులు సంయుక్తంగా కలసి కోరడం జరిగింది.ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ ను పోలవరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా సోమవారం నాడు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ , పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు ఎంపీ ని కలిశారు. వేలేరుపాడు మండలానికి చెందిన నిర్వాసితుల సమస్యలు మరియు వేసవి కాల దృష్ట్యా త్రాగినీటి సమస్యలను వేసవికాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పేరంటాలపల్లి నిర్వాసితులు దొర మామిడి గ్రామంలో వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు సక్రమంగా లేవని, తమకు జీలుగుమిల్లి మండలంలోని ఏదైనా గ్రామంలో పునరావాసాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. ఐ టి డి పి ఓ రాముల నాయక్ ను వివరణ కోరగా గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకొని కలెక్టర్కికి మరియు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి సుధాకర్, జనసేన సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వాల క్రాంతికుమార్, మంచర్ల సమ్మయ్య, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు తదితరులు ఉన్నారు.

## పుట్ట మహేష్ కుమార్ కు అణువునున సమస్యల తోరణాలు

### పోలవరం మండలం గూటాల, పట్టసం వద్ద ధాన్యం రైతులతో మాట్లాడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్తూ మార్గమధ్యలో గూటాల, పట్టసం వద్ద రహదారి పక్కన ఆరబోసిన ధాన్యం రాస్తులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరిశీలన చేశారు.అన్నదాతల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ అధికారులు నిలిపివేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఫోన్ చేసి రైతుల సమస్యలు వివరించారు.రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.పోలవరం వ్యవసాయ శాఖ అధికారి అందుబాటులో ఉండటం లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులు ఫిర్యాదు చేశారు.బాధ్యతగా పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారిని ఫోన్ చేసి ఆయన మందలించారు. అనంతరం పట్టసం వద్ద మొక్కజొన్న రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.మొక్కజొన్నలు ఆరపోసుకునేందుకు ఫ్లాట్ ఫారాలు, గోదాములు నిర్మించాలని విజ్ఞప్తి చేసిన రైతులు.ఫ్లాట్ ఫారాలు, గోదాముల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనం ప్రారంభం



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనాన్ని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం ఆవరణలో జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయ అధికారి డా. పాల్ సతీష్ కుమార్,జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ ఆర్.మాలినిలతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రీయ బాల సురక్షా రక్ష కార్యక్రమంలో భాగంగాబాలల సంపూర్ణ ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈవాహనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, బాలల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి కూడా ఇది సహాయపడుతుందన్నారు.రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రల ద్వారా గుర్తించిన లోపల గల పిల్లలను వారికి దగ్గరలో గల ఏలూరు మరియు జంగారెడ్డిగూడెం నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం లకు చికిత్స కోసం తీసుకువచ్చి మరల తిరిగి దింపే విధముగా ఉచితంగా సేవలు అందించే విధంగా ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రినకు రెండు వాహనములు సమకూర్చడం జరిగిందన్నారు.జిల్లాలో పుట్టుక లోపములు గల పిల్లలను ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి కి తీసుకువెళ్ళి అక్కడ చికిత్స అందించి మరల తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దించేఈవాహనాలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే శిశు సంక్షేమ శాఖ వారిని సమన్వయం చేసుకుని అందరు చికిత్సలు పొందేవిధంగా ఏర్పాట్లు చేయాలినీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణిని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, ఐసీడీ ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శారద,ఆర్ బి ఎస్ కె జిల్లా ప్రోగ్రాం అధికారి కే నరేంద్ర కృష్ణ, జిల్లా మేనేజర్ బొప్పన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం ప్రజావినతులందిం చేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా పలువురు ఆరోగ్య సమస్యలు వివరించి సాయం కోరగా, ఇంకొందరు సొంతింటి కల సాకారానికి చేయూతనందించాలని వినతులందించారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే చంటి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో జనహిత కార్యక్రమాల రూపకల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. దీనిలో భాగంగానే ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసామన్నా ఆయన భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను అర్హుల చెంతకు చేర్చేందుకు కృషిచేస్తామన్నారు. దీంతోపాటూ ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నామని, ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్నా దాన్ని తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారమార్గం చూపేంతవరకూ పోరడతానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రం కోటలో ప్రారంభమైన మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం

**నేటి నుంచి ఐదు రోజుల వరకు కొనసాగునున్న కొలుపులు**

**ఐదవరోజు బండి కొలుపుతో సమాప్తం కానున్న జాతర మహోత్సవం**

ప్రజా భూమి, వేలేరుపాడు





వేలేరుపాడు మండలంలోని రుద్రంకోట గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు కొనసాగునున్న ఈ మహోత్సవం 5వ రోజు బండి కొలుపుతో పరిసమాప్తం కానున్నది. ఎన్నో సంవత్సరాలకు ఒకసారి జరగనున్న ఈ మహోత్సవానికి గ్రామంలోని ప్రజలంతా ఎక్కడెక్కడ ఉన్న ఈ కార్యక్రమానికి విధిగా హాజరయ్యే ఆనువాయితీ కొనసాగుతూ వస్తున్నందున ఆదివారం ప్రారంభమైన ఈ మహోత్సవానికి విరివిగా భక్తులు పాల్గొనటం తో పాటు వారి వారి బంధు వర్గం ఈ కొలుపులు తిలకించేందుకు గ్రామానికి రావడంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా పోలవరం ముంపు పరిధిలోని ఈ గ్రామానికి ఇటీవల ఇటీవలే ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించిన సంగతి విధితమే ఆ సమయంలో అధికారులు జూన్ నెల కల్లా గ్రామాన్ని ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఉంటుందన్న ప్రకటనలు వెలువడటంతో ఇదే లాస్ట్ జాతరగా భావించిన గ్రామస్తులు నేడు ప్రారంభమైన ఈ కొలుపుల్లో గతం కంటే మిన్నగా పాల్గొన్నారు. మరల గ్రామస్తులంతా ఒక్కచోటగా కలిసేది ఎప్పుడు ఈ విధమైన జాతర మహోత్సవం మరలా జరుపుకునే పరిస్థితి ఉంటుందా? అన్న ఉద్దేశంతో అందరూ పాల్గొనడం జరుగుతుంది. నేడు మొదలు ఐదు రోజుల వరకు ఈ గ్రామం బంధువర్గంతో కడకల ఆడనుంది.

## ఎంపీ మహేష్ కుమార్ కు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కొయ్యలగూడెం గణపతి యువజన సేవా సంఘం ప్రతినిధులు సన్మానించారు. రహదారి విస్తరణలో భాగంగా గణపతి ఆలయం నిర్మాణ పనులు సుదీర్ఘకాలంగా నిలిచాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు గతంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఏలూరు ఎంపీగా బాధ్యతలు చేపట్టిన పుట్టా మహేష్ కుమార్ దృష్టికి అసంపూర్తిగా నిలిచిన ఆలయం నిర్మాణ విషయాన్ని స్థానికులు తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో ఆలయ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. పోలవరం నియోజకవర్గం పరిధిలో భాగంగా కొయ్యలగూడెం చేరుకున్న ఎంపీ మహేష్ కుమార్ కు గణపతి యువజన సేవా సంఘం ప్రతినిధులు ప్రధాన కూడలి వద్ద ఘన స్వాగతం పలికారు. నాయకులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను ఎంపీ మహేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ కు స్థానికులు శాలువాలు కప్పి సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన పెదమట్టపల్లి సర్పంచ్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామ పంచాయితీ పరిదిలోని గుట్టంపేట గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా మంచినీటి చేతి పంపులను సర్పంచ్ వెట్టి. లక్మి,దగ్గరవుండి సోమవారం ప్రెస్సింగ్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేతి పంపులు సరిగా పనిచేయక పోవటంతో అసలే వేసవికాలం గ్రామస్తులు ఇబ్బందులను తెలుసుకున్న నేను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన వెంటనే స్పందించిన వారు ప్రెస్సింగ్ మిషన్ పంపడంతో దగ్గరవుండి ప్రెస్సింగ్ చెపిస్తున్నానని అన్నారు. పెదమట్టపల్లి పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య ఎక్కడ ఉన్నా నాదృష్టికి తీసుకురావాలని, వెంటనే సమస్య పరిష్కారానికి పాటుపడతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సోయం.చినబాబు, పోడియం.శ్రీరామ్ మూర్తి, గ్రామస్తులు కారం.లక్ష్మణ్ రావు, కారం.గోపి తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజా భూమి,రామచంద్రాపురం

రామచంద్రాపురం మండల కేంద్రం ఉన్న సింగల్ విండో కార్యాలయం ఆవరణంలో సోమవారం సింగల్ విండో అధికారులు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగల్ విండో కార్యాలయం సీఈవో కన్నయ్య మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా కార్యాలయనికి వచ్చే ఖాతాదారుల కోసం త్రాగునీటిని ఏర్పాటు చేశామన్నారు. అలాగే మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు, ప్రయాణికులు చల్లటి నీళ్లు త్రాగి కొంతసేపు సేద తీరవచ్చని తెలిపారు.



ప్రజాభూమి


## జగ్గంపేట నియోజకవర్గంలో సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారుణ గల పరిణయ ఫంక్షన్ హాల్లో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ నుంచి వచ్చిన ఐటి కోఆర్డినేటర్ సాయి, మరో కోఆర్డినేటర్ జనార్ధన్ పర్యవేక్షణలో క్రియాశీలక సభ్యుల సంబంధించి క్రియాశీలక కిట్లను వాలంటీర్లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ జగ్గంపేట నియోజకవర్గంలో 300 పైగా సభ్యత్వాలు చేసిన 15 మంది క్రియాశీలక వాలంటీర్లను దుస్సాలువ పూలమాల తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ చేయనటువంటి గొప్ప ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు చేస్తున్నారని, ఒక పార్టీ కార్యకర్తను తమ సొంత కుటుంబ సభ్యుడిగా భావించి కార్యకర్తకు ఏమైనా అయితే వారి కుటుంబానికి అండగా నిలవడానికి ఈ ఇన్సూరెన్స్ కార్యక్రమం పెట్టారని, గత సంవత్సరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు మన నియోజకవర్గంలో 7000 జరిగితే ఈసారి వాటిని రెట్టింపు చేసి 14000 సభ్యత్వాలు చేసాము అని అన్నారు. ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన 48 గంటలలోపు పార్టీ ఆఫీస్ కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల జనసేన క్రియాశీలక వాలంటీర్లు పాల్గొన్నారు



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### మంత్రి నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో ఆదివారం కురిసిన అకాల వర్షానికి కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రెవిన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో కలిసి పరిశీలిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్,రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి.

## వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగించుకోండి

### ఉప గ్రంథపాలకుడు కవికొండల సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా స్థానిక శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను సద్వినియోగించుకోవాలని స్థానిక శాఖ గ్రంధాలయం ఉప పాలకుడు కవికొండల సత్యనారాయణ సోమవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 వ రోజు వేసవి జ్ఞిన తరగతులు ఉదయం 8.00నుండి.9.00 గం.వరకు కథలు చదువుట కథలు వ్రాయుట 9.15నుండి 10.గంవరకు పద్యాలు చదివి భావాలు చెప్పుట 10.15 నుండి 11.గం వరకు చిత్రలేఖనం తదితర అంశాలపై విశ్రాంతి ఉపాధ్యాయులు మామిడి రాము తరగతులు నిర్వహించారు. అనంతరం స్పోకెన్ ఇంగ్లీష్ , హిందీ తరగతులు ప్రైవేటు ఉపాధ్యాయులు శిడగం సత్యనారాయణ నిర్వహించారు.ఈ వేసవి విజ్ఞాన తరగతుల్లో 35 మంది విద్యార్థులు శిక్షణ తీసుకున్నట్లు కవికొండల తెలిపారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

### జిల్లా ఎస్పీ బిందు మాధవ్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు సోమవారం 66 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించ వలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.

## ఉపన్యాసాలు సరే నిధులు ఏవి?నాగేంద్ర రాజు పలివెల

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



అమరావతి పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఊకదంపుడు ఉపన్యాసాలతో సరిపెట్టుకున్నారని,ఆత్మస్తుతి పరనిందలా సాగిందని వైస్సార్సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు నాగేంద్ర రాజు దుయ్యబట్టారు.ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అమరావతి పర్యటనకు విచ్చేసిన నరేంద్ర మోదీ ఉపన్యాసంతో మభ్యపెట్టి మసి పూసి మారేడుకాయ చేసేలా వ్యవహరించారని,రాష్ట్ర ప్రయోజనాలు,అభివృద్ధి,స్టీల్ ప్లాంట్ తదితర అంశాలపై ఎలాంటి ప్రకటనా చేయలేదన్నారు.ఆఖరికి పదేళ్ల కిందట వేసిన శంకుస్థాపన రాయి గురించి కూడా గుర్తు చేసుకోలేకపోయారని తెలిపారు.కనీసం రాజధాని శంకుస్థాపనకు మలిసారి వచ్చిన సందర్భంలో స్పష్టమైన గ్రాంట్ ప్రకటించలేదని,కేవలం ఉపన్యాసం ఇచ్చిపోవడానికి మాత్రమే వచ్చారని విమర్శించారు.రాష్ట్ర ప్రయోజ నాలు,కావలసిన అభివృద్ధి, నిధులు,ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తకుండా రాజుకు భటుల వలె సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఇటువైపు ఒకరు,అటు ఒకరు నిల్చుని షో చేశారని అన్నారు.రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15000 కోట్ల అప్పులో పది శాతం మాత్రమే కేంద్రం బాధ్యత తీసుకోగా, మిగిలిన 13,500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వంపైనే భారం పడనుం దని తెలిపారు.ఈ విషయంపై తిరుపతి ఎంపి పార్లమెంటులో లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా పది శాతం మాత్రమే కేంద్రం బాధ్యతగా పేర్కొన్నట్లు స్పష్టంగా ఉందని గుర్తు చేశారు.

## సుంకర రాంబాబుని సన్మానించిన ఏలేశ్వరం ఎలక్ట్రికల్ ప్లంబింగ్ రివైండింగ్ యూనియన్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఏలేశ్వరం గ్రామానికి చెందిన సుంకర రాంబాబుని కాకినాడ జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ రివైండింగ్ యూనియన్ శంకర్ రాంబాబుని సోమవారం దుస్సాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుంకర రాంబాబు మాట్లాడుతూ వై ఎస్ ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం రెడ్డి ఆశీస్సులతో ఆయన బిడ్డ ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు సూచన మేరకు తనకి కాకినాడ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారని తెలిపారు ఈ సందర్భంగా వారికి తన ఎంతో రుణపడి ఉంటానని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాంబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ రివైండింగ్ యూనియన్ అధ్యక్షుడు రాజు ఉపాధ్యక్షుడు ప్రకాశం కార్యదర్శి వీరబాబు రమేష్ రమణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 7న శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వార్షిక దివ్య కళ్యాణం

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం




అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం ఈనెల ఏడవ తేదీ బుధవారం నుండి 13వ తేదీ మంగళవారం వరకు జరుగుచున్నవి అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ ఈవో వీర్ల సుబ్బారావు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.ఈ మేరకు దివ్య కళ్యాణం గురించి సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులకి తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ స్వామివారి కల్యాణానికి అందరూ రావాలని స్వామివారికి 7.5.25 బుధవారం. సాయంత్రం.4. గంటల నుండిస్వామి అమ్మవారిని,పెళ్ళికొడుకు పెళ్ళి కుమార్తె ముత్తయిదులు పసుపు దంచడం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని తర్వాత రోజు 8.5.25 గురువారం రాత్రి 9.00 గంట నుండి స్వామివారి కళ్యాణం పాల్గొని స్వామివారి ఆశీస్సులతో పాటు దేవస్థానంవారు తీర్థ ప్రసాదాలు,తలంబ్రాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు. 11.5.25 ఆదివారం నాడు సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువున స్వామివారి రథోత్సవంలో భక్తులు పాల్గొనాలని. 13.5.25.మంగళవారం నాడు రాత్రి 7.30 నిత్యకళ్యాణ మండపంలో స్వామివారు పుష్పయోగ మహోత్సవం జరుగుతుంది అన్నారు. మహిళా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలతొ పాటు జాకెట్ ముక్క పసుపు కుంకు తీసుకోవాలని ఆయన తెలిపారు.స్వామివారికి జరిగే ప్రతి కార్యక్రమం స్వామివారి చకస్థానం స్వామి వారి కొండ దిగువన జరిగే స్వామివారి సేవలో భక్తులందరూ స్వామివారి సేవ చేసుకోవాలని ఆయన కోరారు.

## ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మజ్జిగ తో చలివేంద్రం ప్రారంభించిన టిడిపి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మామిడి లలిత శ్రీను దాతల సహకారంతో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతిపాదు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా సారథ్యంలో ఆస్పత్రి చైర్మన్ వాగు రాజేష్,వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు ఆసుపత్రి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అంతే కాకుండా వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం మజ్జిగ చలి వేంద్రం, ప్రతిరోజు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ఆస్పత్రికి మండుటెండలో వచ్చే రోగులకు దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శైలజ,టిడిపి నాయకులు ఎండగుండి నాగబాబు,సామంతుల గోపి, బుగతా శ్రీనివాస్,రాతికింద సతీష్,అనంతారావు రాజు,శశి స్వామి,షేక్ ఇమ్రాన్ తదితర టిడిపి నాయకులు,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులుగా స్వర్ణపూడి శ్రీనివాస రావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కాకినాడ జిల్లా మహాసభ జేఎన్టీయూ అల్యూమినియం ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా జరిగింది.జిల్లా ఉపాధ్యక్షులుగా ఏలేశ్వరం ఆంధ్రప్రభ పత్రిక విలేకరిగా పనిచేస్తున్న స్వర్ణపూడి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శ్రీనివాసరావును పలువురు విలేకరులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అంతే కాకుండా ప్రజా ప్రతినిధులు ఏలేశ్వరం చైర్పర్సన్ అలమండ సత్యవతి టిడిపి యువ నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మండల ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ సమస్యలను యూనియన్ అధ్యక్షులకు తెలియపరిచి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శిడగం శ్రీనివాసరావు, పారేపల్లి గంగా ప్రసాద్,దొంతంశెట్టి సతీష్, తొగరా సూరిబాబు,షేక్ హుస్సేన్, షేక్ ఇమ్రాన్,దాసరి కృష్ణ, ఎస్ మల్లికార్జునరావు,ఆకుల శివాజీ తదితరు విలేకరులు సత్కరించారు.

## డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఆర్టీసీ ఎన్ఎంయూ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం ఆర్టీసీ డిపో లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎన్.ఎం.యు సంఘ సభ్యులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ తాసిల్దార్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి కే. త్రిమూర్తులు మాట్లాడుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ 58 డిమాండ్ల లో ఉద్యోగ భద్రత 1/2019 సర్కులర్ను అమలు చేయాలని మెమోరాండం లో ఉన్న సమస్యలు పరిస్కారం కోరుతూ దఫదాపాలుగా యాజమాన్యానికి తమ నిరసన కార్యక్రమలు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలో చేసినప్పటికి స్పందించి లేకపోయేసరికి, 5 వ దఫాగా సోమవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన మెమోరాండం లోని సమస్యలు,డిపో సమస్య ల తో కూడిన వినతి పత్రం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు సమర్పించినట్లు ఆయన తెలిపారు. దీంతో డిప్యూటీ తాసిల్దార్ వెంటనే స్పందించి తక్షణమే ప్రభుత్వానికి అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కె కామేశ్వరరావు,కె ప్రవీజ్, పి శ్రీనువాసరావు,రమణ, శివ,కె రాజు, కె ఎస్ నారాయణ తదితరులు ఉన్నారు.

## ఒమ్మి వారి ఆధ్వర్యంలో జరుగుచున్న గంగాలమ్మ గాబు సంబరాల్లో వై సి పి నేత ముదునూరి మురళి కృష్ణంరాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు







ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో ఒమ్మి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్న గంగాలమ్మ అమ్మవారి గాబు సంబరాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు పాల్గొని గంగాలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని కమిటీ సభ్యులకు 5000 రూపాయలు విరాళం అందజేసారు.ముందుగా కమిటీ సభ్యులు ఆయనకి ఘన స్వాగతం పలికి కండువా వేసి ఘనంగా సన్మానం చేసారు.అత్యంత వైభవంగా జరుగుతున్న గాబు సంబరాలు మురళీ కృష్ణంరాజు తిలకించి నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఒమ్మి గంగరాజు,ఒమ్మి చక్రం,ఒమ్మి సత్తిబాబు,ఒమ్మి బాబ్జి,మన్యాల అర్జునుడు,మచ్చర్ల శ్రీను,దారా నూకరాజు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,కోన బాబ్జి,పోకనాటి వెంకటేశ్వరరావు,నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కార్ల్ మార్క్స్ సిద్ధాంతమే ప్రపంచ మానవాళికి మార్గదర్శి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి జగ్గంపేట




ప్రపంచ గతిని మార్చిన, తత్వవేత్త, శ్రామిక ప్రజల మార్గదర్శి సమ సమాజ నిర్మాణ సిద్ధాంతకర్త కార్ల్ మార్క్స్ 207వ జయంతి ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం జగంపేట మండలం రామవరం శివారు రంగవల్లి నగర్ ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టి యు, పిడిఎస్యు (వి), పిఓడబ్ల్యు ( స్త్రీ విముక్తి) తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మరియు ప్రజా సంఘాల శ్రేణులు కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కార్ల్ మార్క్స్ సిద్ధాంతమే ప్రపంచ మానవాళికి మార్గదర్శి అని ఉద్ఘాటించారు. పెట్టుబడిదారీ విధానం వలన సమాజంలో దోపిడీ , పీడన వంటి అసమానతలు పెరిగిపోయాయని, శ్రమజీవుల శ్రమ దోపిడికి గురవుతుందన్నారు. ఆకలి చావులు పెరిగిపోతున్నాయన్నారు. దేశంలో నేడు ఒక మనిషిని మరొక మనిషి ఒక జాతిని మరొక జాతి పీడించే సాంఘిక ధర్మం కొనసాగుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టినప్పటి నుండి కార్పొరేట్! కార్పొరేట్! అంటూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నాడని, ప్రజలను మతం వైపు మళ్లించి , దేశంలోని జాతి సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక ,రైతాంగ వ్యతిరేక విధానాల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధిక ధరలు, అధిక పన్నులు, నిరుద్యోగం, రైతు రుణాలు, వంటి అనేక సమస్యలతో ప్రజల కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రశ్నించే మేధావులను, ప్రగతిశీల శక్తులను, ప్రజా కళాకారులను అక్రమ కేసులతో అణిచివేస్తున్నారని, మానవ హక్కులను ఉల్లంఘించి ప్రజల కోసం పోరాడుతున్న వారిని చంపేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే హక్కును , బావ ప్రకటన స్వేచ్ఛను కోల్పోతున్నామన్నారు. అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికే కగార్ దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ కగార్ ను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. దోపిడి ,పీడన, వివక్షత వంటి అసమానతలు లేని సమాజం కోసం ప్రజలు మతాలకు కులాలకు అతీతంగా కార్ల్ మార్క్స్ సిద్ధాంతం వెలుగులో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, పిడిఎస్యు ( వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్,, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, జాను, సభాష్టియన్, పాల్గొన్నారు.

## అత్యంత సమర్ధవంతంగా ఆముడా కార్యకలాపాలు

### - జాయింట్ కలెక్టర్ టి నిశాంతి



ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతనంగా ఏర్పడిన అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యకలాపాలు అత్యంత సమర్ధవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు బోర్డు కమిటీ సభ్యులు పూర్తి సమన్వయంతో పాటుపడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అముడా ఉపాధ్య క్షులు టి నిషాంతి అన్నారు. సోమవారం స్థానిక అముడా కార్యాలయము నందు బోర్డు సభ్యులతో ప్రప్రథమంగా సమా వేశాన్ని నిర్వహించి బోర్డు కార్యకలాపాల తీరు పై చర్చించారు. ప్రతిపాదనలపై సభ్యుల అను మతితో పలు తీర్మానాలకు ఆమోదం పలు సవరణ దిద్దుబాటు చర్యలు పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అముడా అధారిటీ ఏర్పడిన తర్వాత కార్యాలయం జీవో నెంబర్ 35 ప్రకారం ఎస్టాబ్లిష్మెంట్, ఫర్నిచర్ అథారిటీకి సంబంధించిన నిబంధనలు గూర్చి బోర్డు సభ్యులకు వివరించారు. కార్యాలయం నిర్వహణ కార్యాలయంలోనే కార్యనిర్వహక కమిటీ ఏర్పాటు, కమిటీ విధి విధానాలు గూర్చి వివరించారు. అముడా పరిధిలో భవన నిర్మాణ అనుమతులు ఫీజులు నిర్ణయం, లేఅవుట్లు భవనాలు అనుమతులు కార్యాలయానికి సంబంధించి లాప్టాప్ లు కంప్యూటర్లు కొనుగోలు అంశాలకు సంబంధించిన సవరణ దిద్దుబాటు చర్యలు, ఫర్నిచర్ ఏర్పాటు వాహనాలు ఏర్పా టు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆఫీస్ సబార్డినేట్ నియమకాలు వికాస ద్వారా చేపట్టుట, లోగో డిజైనింగ్ పంచాయితీ నుండి డెవలప్మెంట్ చార్జీలు ఆన్లైన్ సాఫ్ట్వేర్ 300 గజాలు పైబడిన అనుమతులన్నింటినీ అముడా పరిధిలోనే ఇచ్చేందుకు సాఫ్ట్వేర్ ఏర్పాటు. పట్టణ ప్రాంతాల్లో కూడా 300 లోపు గజాలకు సంబంధించి అనుమతులను మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా ఇస్తారని తెలిపారు. అద్దె భవనంలో అముడా కార్యాలయం కొనసాగుతోందన్నారు ప్రస్తుతం అముడా పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని మిగిలినవిరుడాకుడా పరిధిలో ఉన్నాయని జిల్లా అంతటిని యూనిట్ గా చేసేందుకు ప్రతిపాదించా మన్నారు. అముడా అథారిటీ ఏర్పడిన తదుపరి రెండు సంవత్సరాలకు అమలాపురం మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని బోర్డు ప్రతిపాదించిందన్నారు. అముడా ఏర్పడిన తర్వాత 2024- 25 ఖర్చులు నివేదికలను బోర్డు సభ్యులు అనుమతితో ఉపాధ్యక్షులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, బోర్డు సభ్యులు ట్రాన్స్కో ఎస్సీ, ఎస్ రాజబాబు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శంకర్ రావు, రహదారులు భవనాల శాఖ ఎస్సీ బి రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్, ప్లానింగ్ అధికారి సత్యమూర్తి పాల్గొన్నారు.

## సింహాచలంలో గోడ కూలి మృతిచెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా పంపిణీ

ప్రజాభూమి, అమలాపురం



ఏప్రిల్ 30వ తేదీ విశాఖపట్నం జిల్లా లోని సింహాచలం అప్పనవారి చందనోత్సవ కార్యక్ర మం లో గోడ కూలిన ప్రమాదం లో డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా అంబా జీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువ కులు మరణించగా వారి కుటుంబాలకి ఒక్కొక్క రికి రాష్ట్ర ప్రభు త్వం రూ 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియాను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం అందజేసారు. అంబాజీపేట కొర్లపాటి వారిపాలెం నందు మృతుల ఇంటి వద్ద స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనా రాయణతో పాటు పంపిణీ చేసారు. పత్తి వీర వెంకట సత్యనారాయణ వ్యవసా యదారుడని వీరి రెండవ కుమారుడు పత్తి దుర్గా స్వామి నాయుడు (33 సంవత్సరాలు) విశాఖ పట్నంలో ప్రైవేట్ గా ఇంటీరియర్ డెకరేషన్ పనులు చేస్తూ ఉంటారని ఆయన తెలిపారు. స్వామి నాయుడు ఈనెల 30వ తేదీ చందనోత్సవ కార్యక్రమంలో జరిగిన గోడ కూలిన ప్రమా దంలో మరణించారని వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియాగా రూ 25 లక్షలు ప్రకటించిందని వీర. వీర వెంకట సత్య నారాయణ పెద్ద కుమారుడు వీర వెంకట శివన్నారాయణ ఎంటెక్ చదివి ప్రైవేట్ గా ఉద్యోగం చేస్తున్నారన్నారు. వీర వెంకట సత్యనారాయణకు కుమార్తె ధన ఆదిలక్ష్మి కూడా ఉన్నారని ఈమె వివాహితురాలని ఆయన స్పష్టం చేశారు ప్రమాదం లో చనిపోయిన రెండవ వ్యక్తి అదే గ్రామానికి చెందిన కుంపట్ల శ్రీనివాసరా వు వ్యవసాయ దారుడు పెద్ద కుమారుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు అవి వివాహితుడనీ వయస్సు 26 సంవత్సరాలు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు చదివారని వీరు ఏప్రిల్ 30వ తేదీన చందనోత్సవ కార్యక్ర మంలో గోడ కూలిన ఘటనలో మరణించారన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా గా రూ 25లక్షలు ప్రకటించి వీరి తండ్రి కుంపట్ల శ్రీనివాస రావు పేరున ఇవ్వడం జరిగిందని ఆ మేరకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు చనిపోయిన వారి కుటుం బాలకు సంతాపాన్ని ప్రకటించారు. మృతుల చిత్రపటాల వద్ద పుష్పగుచ్చాలతో నివాళు లర్పించారు. ఈ కార్య క్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి పి శేఖర్ తహసిల్దార్ సిహెచ్ వెంకటే శ్వరరావు ఎంపీడీవో సరోవర్ ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు

## బిజెపిలోకి హసన్ బాద్ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు.

ప్రజాభూమి,రామచంద్రపురం.




రామచంద్రపురం మండలం ఆసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు ఈ మేరకు సోమవారండా! బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి రామచంద్రపురం పట్టణంలో జరిగిన వక్ఫ్ చట్టం 2025 ప్రజా అవగాహన సదస్సులో జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా బీజేపీ ఇంచార్జి కర్రి చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్యే అయ్యా వేమాజీ, వక్ఫ్ చట్టం స్పోక్ పర్సన్ పెద్దిరెడ్డి రవికిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,జాతీయ బీజేపీ కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు నల్లా పవన్,కో కన్వీనర్ సలాది శేఖర్,రామచంద్రపురం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు అకేటి శ్రీ కృష్ణ వారి సమక్షంలో రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు బీజేపీ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గ్రామాల అభివృద్ధికి, పంచాయతీల అభివృద్ధికి గ్రామాల స్వపరిపాలకు, స్వచ్ఛ భారత్, రైతు భరోసా, వికసిత్ భారత్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితున్ని అయి బిజెపి పార్టీలో జాయిన్ ఆయ్యానని తెలియజేశారు.

## ఏ ఎన్ ఎం లకు వ్యాక్సినేషన్ పై శిక్షణ.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ద్రాక్షారామ సచివాలయం నందు ద్రాక్షారామ, వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు సంబంధించిన ఏఎన్ఎం లకు యు విన్ వాక్సినేషన్ పై శిక్షణ ఇచ్చారు. గర్భిణీ స్త్రీలకు మరియు అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు నుండి ఐదు సంవత్సరముల వరకు పిల్లలకు వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు నిర్ణయించిన కాలంలో తప్పకుండా వెయ్యాలని, వాటి వివరములను యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సునీల్ తెలిపారు. డాక్టర్ ఎన్ ప్రశాంతి సబ్ డివిజన్ ఆఫీసర్ మాట్లాడుతూ యు విన్ పోర్టల్ లో వాక్సినేషన్ వివరాలు నమోదు చేయడం వలన వ్యాక్సిన్ సర్టిఫికెట్ పొందవచ్చునని తెలిపారు. కొత్తగా వ్యాక్సిన్ సైట్ ఎలా క్రియేట్ చేయాలి, డ్యూలిస్ట్ ఎలా క్లియర్ చేయాలి, మొబైల్ నెంబర్ తో వాక్సిన్ పొందిన వారిని ఎలా ఎంటర్ చేయాలి అంశాలపై శిక్షణ ఇచ్చామని జి కమల్ శేషు డివిజనల్ సూపర్వైజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు, సిహెచ్ఓ వీరవేణి , సూపర్వైజర్లు సిహెచ్ సూర్య రావు , కే శ్రీనివాస్ , రత్నం ,జానకమ్మ గారు,వరలక్ష్మి , ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.11.5 కోట్లతో ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు

### కోనసీమ జిల్లాలో తొలి ఎమ్మెస్ ఎంఈ పార్క్ కు శ్రీకారం. ఉత్సాహంతో రండి- చేయూతనిస్తాం. ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాలు కల్పన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గొప్ప శుభవార్త చెప్పారు. రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో రూ. 11.5 కోట్లతో 4 ఎకరాలు స్థలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయఉన్నట్టు మంత్రి తెలిపారు. సోమవారం ఆయన రామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ )ల ఏర్పాటుకు ఊతమిస్తూ కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. ద్రాక్షారామం సమీపంలోని ఆదివారంపేట రోడ్డు గురుకుల పాఠశాల వద్ద ఈ పార్కు నిర్మాణం చేస్తామన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2027- 28 నాటికి 15 వేల ఎమ్మెస్ ఎం ఇ యూనిట్లు నెలకొల్పే లక్ష్యమని, వీటి ద్వారా సుమారు 2 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండస్ట్రియల్ పార్కులకు రూపకల్పన చేసిందన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే- డే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 నియోజకవర్గాల్లో 30 ఎమ్మెస్ ఎంఈ పార్కులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. తన సొంత నియోజకవర్గం రామచంద్రపురంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి దొరుకుతుందన్నారు. తన నియోజకవర్గ పరిధిలో 40 సంవత్సరాలు లోపు, భర్తలను కోల్పోయిన వితంతువులు 160 మంది వరకూ ఉన్నారని, తొలి ప్రాధాన్యతలో వారికి అవకాశం ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే కూటమి ప్రభుత్వా లక్ష్యంగా ముందుకెళు తున్నామన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో మహిళలు సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉత్సాహంతో ముందుకు వస్తే అండగా ఉండి చేయూత నందిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్కుకు అవసరమైన స్థలం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కు సిద్ధం చేసి పరిశ్రమలు ప్రారంభించుకునేలా మౌలిక సదుపాయాల చర్యలు చేపట్టామన్నారు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాల కల్పన చేసి, పరిశ్రమల ఏర్పాటు సుగమం చేస్తామని పేర్కొన్నారు. ఏదో ఒక పరిశ్రమ పెట్టాలని ఆలోచన ఉన్నవారు ముందుకు వస్తే బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా వారికి సహకరిస్తామన్నారు. ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్కులతో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. రద్దీగా ప్రాంతాల్లో మహిళలకు 8 చోట్ల టీ స్టాల్ ఏర్పాటు చేసి, జీవనోపాధి పొందేలా చర్యల తీసుకున్నామన్నారు. ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు, వేలాదిమంది జీవనోపాధి పొందుతారని మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు.

## అర్జీదారుల సమస్యలు పరిష్కారంలో జవాబుదారీ తనం చూపా:కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అర్జీదారుల సమస్యల పరిష్కారంలో జవాబుదారీ తనంతో పరి ష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారి. స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో నిర్వహిం చారు. ఈ ప్రజా వేదికలోజిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి,డ్వామా, డిఆర్డిఏ పిడీలు మధు సూదన్, జయచంద్ర గాంధీ, ఎస్ డీ సి కృష్ణమూర్తి, డి ఎల్ డి ఓ రాజేశ్వరరావులుతో కలసి అర్జీదారుల నుండి సుమారుగా 200 అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీస్థాయిని అంచనా వేసి ఫిర్యాదు విశ్లేషించి సత్వరమే స్పందిస్తూ హేతుబద్ధత కలిగిన పరిష్కారం చూసినప్పుడే వివిధ సమస్యలకు పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు గడువు దాటిన అర్జీలు లేకుండా, ఒకసారి ఒక అంశంపై సమర్పించిన అర్జీ మరల అదే అంశంపై పునరావృతం కాకుండా మెలకువలు పాటించాలన్నారు. గతంలో ఇచ్చిన అర్జీలను సత్వర పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సేవలపైఅర్జీదారుల సంతృప్తి స్థాయిలను మెరుగు పరచాలన్నారు. ప్రభుత్వంచేపడుతున్న పలు కార్యక్ర మాలు, వినతుల పరిష్కారంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి మరింత పెంచేలా కృషి చేయాలన్నారు ఆసుప త్రుల్లో అందుబాటులో వైద్య సేవలు వైద్యులు అందుబాటు గ్రామాలలో పారిశుధ్య సేవలకు సిబ్బంది అందు బాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముంద న్నారు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరిత గతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువు లోగా పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాదన్నారు. అర్జీదారుల సమస్యను సావధానం, ఓపిగ్గా విని పరి ష్కారమార్గాన్ని తెలపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వేదిక కార్యక్రమానికి విచ్చేసే అర్జీదారుల సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యా దుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరి పరిష్కారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గరకుల ఆరాధ్య దైవం భగీరథుడు :డాక్టర్ చ ప్పిడి

ప్రజాభూమి,రామచంద్రపురం.



సగరకుల ఆరాధ్య దైవం భగీరథుడు అని వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు శంఖవరం గ్రామంలో భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా డాక్టర్ చప్పిడి భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది . ఇంకా సగరలు సగరుకులానికి చెందినవారు సుమారు 30 లక్షల మంది ఉన్నారని ఆంధ్ర తెలంగాణ కర్ణాటక మొదలగు రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నారని వారి కృషి అంత సంచార జీవితం తోటే గడుస్తుందని కానీ ఈ రోజుల్లో ప్రోక్లైన్స్ కాంక్రీట్ మిక్చర్ ఇటువంటి అధునాతన యంత్ర పరికరాలు వచ్చి వీరికి జీవనోపాధి కొంచెం ఇబ్బందిగా ఉండటం జరుగుతుంది అయితే ప్రభుత్వం వీరికి మంచి అవకాశాలు కల్పించి ఈ మిక్సర్స్ ఇవన్నీ వాళ్ళు కొనుక్కునే విధంగా వివిధ పనిముట్లు అవి కూడా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కచ్చితంగా సమకూరుస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి ఆశాభావం వ్యక్తం చేశారు వీరు పారా గుణపం మొదలగు చిన్న పరికరాలతో ఎక్కువ కష్టపడతారని కూటమి ప్రభుత్వం అన్ని విధాల వీరిని ఆదుకుంటుందని చెప్పారు కార్యక్రమంలో కటారి సత్యనారాయణ ముల్కీ రాంబాబు ముల్కీ అప్పన్న జలసూత్రపు శీను కేత శ్రీరామ్ గాలి రవికృష్ణ గోవింద్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి: వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాభూమి అమలాపురం



అకాల వర్షం కారణంగా పంటలు నష్ట పోయిన రైతులను తక్షణమే ఆదుకో వాలని అంబెటద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం ఆయన వైసిపి శ్రేణుల తో కలసి రైతుల సమస్యలను వారిసాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. బట్టుపాలెంలో దాన్యం రంగుమారి ఆరబెట్టుకుంటున్న దాన్యపు రాసులను పరిశీలించారు. ప్రభుత్వం కిట్టు బాటుధర ప్రకటించినప్పటికి రంగుమారితే కొనడం లేదని రైతులు వివరిం చారు. ప్రభుత్వం బస్తా 1725 రూపాయల ధర ప్రకటించినా వేయి రూపాయ లకు కొంటున్నట్టు రైతులు వివరించారు. రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రైతులకు అండగా నిలుస్తామని రుణ మాఫీ చేస్తామని ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేసారు. ఆయనతోపాటు జడ్ పి చైర్మెన్ విప్పర్తి వేణుగోపాల్ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు పాముల రాజేశ్వరి నియోజకవర్గం కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ పిల్లి స్సూర్య ప్రకాష్ గన్నవరపు శ్రీనివాసరావు చెల్లుబోయిన శ్రీనివాసరావు వంగా గిరిజా కుమారి జున్నూరి వెంకటేశ్వరరావు సంసాని నాని వంటెద్దు వెంకన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి: 10కోట్ల విలువైన భూమిని కాపాడండి

### కలెక్టర్ కి పిర్యాదు చేసిన మాజీ ఎంపీ భరత్ రామ్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,



మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 1వ వార్డు, సాయిదుర్గానగర్, లాలాచెరువు లో దాదాపు 10 కోట్ల రూపాయల విలువైన1300 గజాల స్థలాన్ని కొందరు వ్యక్తులు మాఫియాగా ఏర్పడి కాజేస్తున్నందున ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు కలెక్టరేట్ లో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ లో కలెక్టర్ కి ఆయన పిర్యాదు చేసారు. సర్వే నెం. 186-1, ఏరియాలో ప్లాట్లుగా చేయబడిన ప్లాటు సమీప డో.నెం. 72-16-1/2రు ప్లాటు నెం. 30లో 524 చ.గ. , ప్లాటు నెం. 9లో 406 చ.గ. , ప్లాటు నెం. 10లో 387 చ.గ. మొత్తం 1317 చ.గ. లను ఆక్రమించారని భరత్ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఇది కార్పొరేషన్ కి వదిలిన పార్కుకు సంబంధించిన స్థలం అని అయితే కొందరు వ్యక్తులు దీనికి సంబంధించిన దస్తావేజు నకళ్ళను తీసి దానికి వారసులుగా విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, రామవరం గ్రామంలో ఓ మహిళకి గిఫ్ట్ వచ్చినట్లు నకిలీ డాక్యుమెంట్ పుట్టించి విజయనగరం జిల్లాలో రిజిష్టర్ చేయించారని ఆయన వివరించారు. కానీ ఈ నెంబర్లు రాజమండ్రి రిజిష్టర్ ఆఫీసులో నమోదు కాబడలేదని, . మున్సిపల్ కార్పొరేషన్లో ఖాళీ స్థలం పన్ను కూడా వేయించారని భరత్ పేర్కొన్నారు. పదికోట్ల రూపాయల విలువైన భూమిని కాజెయ్యడానికి మాఫీయా చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. పక్కాగా ఉన్న ఆధారాలన్నీ పూర్తిగా పరిశీలించి, తగిన దృష్టి పెట్టి, ఈ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించిన పార్కు సలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినతర్వాత ఖాళీస్థలాలు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు భూ మాఫియా పేట్రేగిపోతోందని విమర్శించారు. దాదాపు 10 కోట్ల విలువైన 1300 గజాల పార్కు స్థలాన్ని కాజెయ్యడానికి చేసిన ప్రయత్నాలు చూస్తుంటే, ఆశ్చర్యం వేస్తోందన్నారు. ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు.

## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు ఎంపీడీవో రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పోరుమామిళ్ల పట్టణంలోని సచివాలయం -1. 2, 3. 4 అకస్మాత్తుగా తనిఖీ చేశారు. పలు అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సచివాలయాల్లో సిబ్బంది గైర్హాజరవుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను కూడా గడువులోపు పూర్తిచేయాలని సూచించారు.

## మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ 63వ జన్మదిన వేడుకలు సోమవారం పోరుమామిళ్ల పంచాయతీ కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. అభిమానులు శాలువాలతో పూలదండలతో సత్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తప్పించే వ్యక్తి సుధాకర్ అని ఎంతటి సమస్యనైనా తన సొంత ఖర్చులతో ముందు పరిష్కరించే ఏకైక నాయకుడు అన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ నాపై అభిమానంతో నా జన్మదిన వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో రవిశంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, మాజీ ఎంపీటీసీ హిమమ్ హుస్సేన్, పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షులు వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ షరీఫ్, గడ్డం వెంకటేశ్వర్లు, చెన్ను రమణ, లక్ష్మణరావు, రమణయ్య, సత్యం, నాయుడు, హర్షవర్ధన్ రెడ్డి, ధర్వేష్, జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన కేంద్రాలతో జ్ఞానాన్ని పెంపోదించుకోవాలి

- గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి

ప్రజాభూమి, వేంపల్లె



వేసవి విజ్ఞాన కేంద్రాలతో జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి అన్నారు. వేసవి విజ్ఞాన తరగతులు గత నెల 28 నుంచి ప్రారంభం అయ్యాయి. సోమవారం విశ్రాంత ఉపాధ్యాయుడు పి.వెంకటరామిరెడ్డి పాల్గొని విధ్యార్థులకు కథలు చెప్పారు. ఈ తరగతులు వచ్చే నెల 6వ తేదీ వరకు జరుగుతాయని, వేసవి సెలవుల నైపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను విజ్ఞాన శిబిరానికి పంపి సద్వినియోగం చేసుకోవాలని వనజ కుమారి కోరారు. విధ్యార్థులకు గ్రంథాలయాలు జ్ఞానం ప్రసాదించే దేవాలయాలని, పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభివృద్ధి సొంతం చేసుకోవచ్చన్నారు.

## ఘటికాచలక్షేత్ర కోశాధికారిగా తోటంశెట్టి చంద్రశేఖర్

ప్రజాభూమి, వేంపల్లె



తమిళనాడులోని షోలింఘర్ పరిధిలో ఆర్యవైశ్యులు నిర్వహిస్తున్న అఖిల భారత ఘటికాచలక్షేత్ర నిత్యాన్నదాన సమాజం నూతన కోశాధికారిగా వేంపల్లెకి చెందిన తోటంశెట్టి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఆ నిత్యాన్నదాన సమాజం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ప్రొద్దుటూరుకు చెందిన కామిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పసుపుల సుబ్రమణ్యం, అలాగే వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వేంపల్లెకు చెందిన వడ్లకుంట వీరయ్య గౌరవ జీవిత సలహా సభ్యునిగా, కాకుమాని సత్య నరసింహులు, తోటంశెట్టి నవీన్ కుమార్ కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శిగా తోటంశెట్టి పెద్ద పుల్లయ్య, సభ్యులుగా మేడా ప్రసాద్, కర్నాటి నాగేంద్ర బాబు, రాయవరం రవీంద్రబాబు, బైరిశెట్టి బాలగంగాధర్, పుల్లగూర అరవింద్, మధుసూదన్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. తమ పదవీ కాలంలో అన్నదాన సమాజాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## సీనియర్ నేత తులసిరెడ్డి తో యువనేత రోహన్ నాగిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తో వైఎస్ఆర్సీపీ యువనేత రోహన్ నాగిరెడ్డి కలిసి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. సోమవారం వేంపల్లెలో తులసిరెడ్డిని రోహన్ నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వేంపల్లె గ్రామ పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యల పట్ల చర్చించారు. రోడ్లపై చెత్త చెదారం, వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా మారిందని అభిప్రాయపడ్డారు. అలాగే రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, రైతు బజార్ పూర్తైనప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదన్నారు. రోడ్డు పక్కన అపరిశుభ్రత వాతావరణంలో సంత మార్కెట్ నిర్వహిస్తున్నారని, దీంతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష వ్యాధులు ప్రభలుతున్నట్లు విమర్శించారు. ఈ సమస్యల పట్ల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యచరణపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకుడు భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్ రెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అరుదైన మేధావి కారల్ మార్క్స్

## కార్మిక వర్గపు ఆశాజ్యోతి: సీఐటీయూ ఏరియా కార్యదర్శి గఫూర్

ప్రజాభూమి, పులివెందుల



ప్రపంచంలోనే అరుదైన మేధావి కారల్ మార్క్స్, కార్మిక వర్గపు ఆశాజ్యోతి,పెట్టుబడి పుస్తకం తో ప్రపంచ గతినే మార్చేసిన మహనీయుడు కారల్ మార్క్స్ అని సీఐటీయూ పులివెందుల ఏరియా కార్యదర్శి గఫూర్ అన్నారు. ఆయనతో పాటు సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ రెడ్డి స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్ లోకార్ల్ మార్క్స్ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళి అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజ పరిణామ క్రమంలో అనేక మతాలు, తత్వాలు ఆవిర్భవించాయని అవి అప్పటినున్న పరిస్థితులకు అప్పటి సమాజానికి మాత్రమే పరిమితం. కారల్ మార్క్స్ పెట్టుబడి అనే గ్రంథం సర్వ మానవాళి విముక్తికి మానవాళి ఉన్నంత వరకూ ఈ సిద్ధాంతం నిలిచి ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న నరసింహులు పాల్గొన్నారు.

## ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవికి ఘన సన్మానం- సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం

### - ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం రాజుగుడి పల్లి పంచాయతీలో ప్రజలు తమ వద్దకు తెచ్చిన నీటి సమస్యతో సహా ఇతర సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపడతానని ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి అన్నారు. రాచగుడిపల్లి సచివాలయంలో ఆమెకు సోమవారం రాచగుడిపల్లి సర్పంచ్ కడప బాదుల్లాబీ, సచివాలయ సెక్రటరీ మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ లక్ష్మీదేవికి బాణా సంచా పేలుస్తూ, పూల చల్లతో రాచగుడిపల్లి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెకు శాలువలు కప్పి, గజ మాలలు వేసి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ తమ పంచాయతీ నుండి ఒంటిమిట్ట మండలానికి ఎంపీపీ గా ఎన్నిక కావడం తమ అదృష్టంగా భావిస్తూ ఉన్నామని అన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కారం చేస్తూ ఉన్నారని కొనియాడారు. లక్ష్మీదేవి మాట్లాడుతూ తొలుత రాచగుడిపల్లి పంచాయతీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కార మార్గాలను చేపడతామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చూపాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాలెం ఖాదర్ బాషా, బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు మండ్ల పుల్లయ్య, సుంకేసుల చౌడయ్య, ప్రహ్లాద రాజు, గురు మోహన్ రాజు, గురూజీ వర్మ, మల్లీ యాదవ్, యద్దల జీవయ్య, గజ్జల ఓబుల్ రెడ్డి, గజ్జల పుల్లారెడ్డి, ఆర్ ఎం మోహన్ రెడ్డి, నాగం గంగిరెడ్డి, ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, స్టిక్కరింగ్ ప్రసాద్, పెంచలయ్య, మీనిగా వెంకటస్వామి, మీనిగా వాసు, కృష్ణయ్య రాచగుడిపల్లి సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వెలుగు సంఘం మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరాధనోత్సవాలు ప్రారంభం: స్వామి వారికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం







జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు తెల్లవారుజామున వీరబ్రహ్మ సుప్రభాతం, నామ సంకీర్తనతో మొదలు కొని గర్భాలయం లోని గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి పంచామృత అభిషేకం అర్చన ప్రత్యేక వస్త్రాలంకరణ చేశారు. స్వామి విద్యుత్ దీపాలంకరణలో మఠం అవర్ణం అంతా కల కల లాడింది. సహస్ర నామార్చన సాయంత్రం వేదపారాయణం చేశారు. రాత్రి శేషవాహనోత్సవం కన్నుల విందుగా సాగింది. గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవమూర్తులను అలంకరించి శేషవాహనంపై అలంకరణ చేశారు. జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి చిన్నమఠం మఠాధిపతి శ్రీ వీరశివకుమారస్వామి పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి హరికథా గానం ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని అమ్మ వారిని దర్శించుకుని తీర్ద ప్రసాదలు స్వికరించారు. దాతలు అన్న దానం, మజ్జిగ, వాటర్ ప్యాకెట్ల పంపిణీ కార్య క్రమాలు విరివిగా చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పరివేక్షణలో క్యూ లైన్లు, చలువ పందిర్లు మంచి నీరు, మజ్జిగ ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు జరగ కుండా పోలీస్ వారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఫిట్ ఫర్సన్ శంకర్ భాలాజీ తెలిపారు.ఈ కార్యక్రమాలలో పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి కుమారులు పాల్గొన్నారు.

## పద్మభూషణుడికి ఘనంగా పౌర సన్మానం-హాజరైన మంత్రి సవిత, ఎంపీ, ఎమ్మెల్యేలు

-ప్రజాభిష్టం మేరకు ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాల్సిందే

ప్రజాభూమి, హిందూపురం టౌన్






హిందూపురం శాసనసభ్యులు, అగ్ర కథానాయకులు నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన నేపథ్యంలో ఆదివారం రాత్రి పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణకు శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఎంజీఎం పాఠశాల మైదానంలో ఘనంగా పౌర సత్కార సన్మాన కార్యక్రమం జరిగింది. అంతకుముందు శ్రీకంఠాపురం నుంచి సభా వేదిక వరకు నందమూరి బాలకృష్ణ తన సతీమణి వసుంధర దేవి లు గుర్రపు బండిలో ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రజలు బాలయ్య దంపతులకు పూల వర్షం కురిపించారు. సభ ప్రాంగణానికి వచ్చిన బాలయ్యకు మంత్రి సవితమ్మతో పాటు ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు సన్మానించారు. అనంతరం మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత లు మాట్లాడారు. హిందూపురం నియోజకవర్గాన్ని నందమూరి నియోజకవర్గంగా తీర్చిదిద్ది, నందమూరి పురంగా మార్చిన ఘనత బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నప్పటికీ నిత్యం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచన చేసే గొప్ప వ్యక్తి బాలకృష్ణ అన్నారు. సినీరంగంలో, రాజకీయ రంగంలో తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలను నందమూరి బాలకృష్ణ చేపట్టారన్నారు. అటు సినీ రంగంలో... ఇటు రాజకీయ రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ తన తల్లి పేరుతో స్థాపించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆసుపత్రి చైర్మన్ గా ఉంటూ ఎంతోమందికి ప్రాణదానాన్ని బాలకృష్ణ చేస్తున్నారని కొనియాడారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాలకృష్ణ సీనియర్ డైలాగులతో అదరగొట్టారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డు బాలయ్యకు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం బాలయ్య కు వచ్చిన అవార్డు కాదని ప్రతి ఆంధ్రుడికి దక్కిన గౌరవం అన్నారు. బాలయ్య ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అన్నారు. ఎవరైనా ఒక రంగంలో రాణించాలంటే చాలా కష్టం. అలాంటిది బాలకృష్ణ అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంతో పాటు సేవారంగంలో సైతం రాణిస్తున్నారని కొనియాడారు. బాలకృష్ణ 1974 నుంచి ఇప్పటి వరకు 51 ఒక్క సంవత్సరాల సినీ రంగంలో సాంఘిక, జానపద, పౌరాణిక ఇలా అన్ని రంగాల్లో విలక్షణ నటుడిగా నటించడంతోనే బాలకృష్ణ పద్మభూషణుడు అయ్యాడన్నారు. అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రజల అభిమానంతో వరుసగా మూడుసార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నానని, ఈ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విరివిగా పరిశ్రమలను స్థాపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రజాభిష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చి తీరాల్సిందేనని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. అనంతరం వేలాదిమంది అభిమానుల నడుమ పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణ దంపతులకు హిందూపురం పట్టణం తరపున సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, లేపాక్షి మండలం తరపున రంగారెడ్డి తదితరులు, హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్లు, లేపాక్షి మండల నాయకులు, నందమూరి అభిమానుల సంఘం నాయకులు, టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు, జనసేన, బిజెపి నాయకులు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వేలాదిమంది అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు

ప్రజాభూమి, పులివెందుల



2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శీకులు) ఎకనామిక్ సపోర్ట్ స్కీం (బ్యాంకబుల్ సబ్సిడీ పథకము) నాలుగు స్లాబ్ లో సబ్సిడీ రుణాలు ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్ %ఢ% మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ లక్ష వరకు, రెండవ స్లాబ్ క్రింద ఎ.సి, ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బాటరీ సర్వీసింగ్, సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్, సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు, వర్కింగ్ కాపిటల్, ఫాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3 లక్షలు వరకు, మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం మరియు ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ.5లక్షల వరకు, నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు, ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ.8 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుట కై బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటి అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరనున్నట్లు ఆయన తెలిపారు.మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, భౌద్ధ లు, జైనులు, సిక్కులు మరియు పార్శీకులు) చెందిన వారై ఉండాలన్నారు.అభ్యర్థి వయస్సు 21 -55 సంవత్సరముల లోపు ఉండీ, వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ 1, 50 వేలు, పట్టణ ప్రాంతాలకు రూ.2లక్షల లోపు ఉండాలన్నా రు. తెల్ల రేషన్ కార్డు , ఆధార్ కార్డు తప్పనిసరి అని ఆయన తెలిపారు.మొత్తం లక్ష్యంలో 33.3 శాతం మహిళలకు కేటాయించడం జరిగిందన్నా రు.అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో,రవాణ పథక ము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచవలెన న్నారు.కడప జిల్లా లో అర్హత, ఆసక్తి గల మైనారి టీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 25-05- 20 25 లోపు ఆన్ లైన్ నమోదు చేసికొని సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మునిసిపల్ కమీషనర్ కు సమర్పించవలెనని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ పనివేళల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్, కడప వారిని 9290448452, 08562-241137 సంప్రదించా లని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా భావించాలి

ప్రజాభూమి, కడప :

ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటం సామాజిక బాధ్యతగా భావించాలని 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్య నారాయణ మూర్తి అన్నారు. సోమవారం తెలుగు గంగా కాలనీలోని 30 ఆంధ్రా బెటాలియన్ లో నిర్వహిస్తున్న ఎన్.సి.సి కంబైండ్ అన్యువల్ శిక్షణ శిబిరంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాంప్ కమాండెంట్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసి ఆరోగ్యంవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేయవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ గ్రూప్ కెప్టెన్ ఆర్.జే. అత్రే, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్ డాక్టర్. నీలయ్య, శివరాం, పసుపుల రాజశేఖర్, జగదీష్, సురేంద్ర నాయక్ పరేడ్ శిక్షణ అధికారులు సుబేదార్ మేజర్ అనిల్ కుమార్, రూపేంద్ర జిత్ సింగ్, సీ.ఎల్. రెడ్డి, కొండా రెడ్డి , గర్ల్ క్యాడెట్ ఇన్స్ట్రక్టర్ మిశ్రా ఆఫీస్ సిబ్బంది సూపరిండెంట్ డేవిడ్, ఉమా, మల్లేశ్వరి, శివప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, ఎన్.సి.సి సీనియర్ క్యాడెట్లు మల్లికార్జున్, ఆనంది పాల్గొన్నారు.

ప్రజాభూమి


## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన, ర్యాలీ

ప్రజా భూమి,తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు పంచాయతీ రైతు సేవా కేంద్రంలో సోమవారం తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వి. షణ్ముగం ఆదేశాల మేరకు, తిరుపతి రూరల్ మండల యూనిట్ ఇంచార్జ్ దామ అయ్యప్ప నాయుడు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై పానకం గ్రామ రైతులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో మొట్టమొదటిగా పిఎండిఎస్ (నవధాన్యాల సాగు) విధానంతో ప్రారంభించాలని తెలిపారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో భూమిని ఎండ తాకిడి నుంచి ఎలా కాపాడుకోవాలి, భూమిని 365 రోజులు కప్పి ఉంచడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రకృతి వ్యవసాయంలో తయారు చేసుకోవాల్సిన కషాయాలు, జీవామృతం ఘనజీవామృతం తయారీ విధానం, వాటి ప్రయోజనాలు తెలియపరిచారు. జీవామృతం ఘన జీవామృతం వాడడం వల్ల వివిధ సజీవ వేరువ్యవస్థలు భూమిలో ఉండడం వలన, భూమి లో నిద్రావస్థ లో ఉన్న వివిధ సూక్ష్మ జీవులు మేల్కొని భూమి లో బంధింపబడి వున్న అన్ని పోషకాలను మొక్కల వినియోగించుకునే రూపంలోకి మార్చి సూక్ష్మ జీవులు మొక్కలకు అందిస్తాయి తెలియ జేశారు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను ఆచరించి విసరహిత ఉత్పత్తులను తయారు చేసుకుని మన ఆరోగ్యాన్ని, భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పలువురు ఆదర్శ రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోవి ఏ ఏ జానకిరామ్,పవన్, ఐ సి ఆర్ పి లు ధరణి, రాధిక,శ్రావణి, మరియు రైతులు పాల్గొన్నారు

## డిప్ బోను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణర రెడ్డి పట్టణంలోని 32వ వార్డులోని చర్చి వద్ద డీప్ బోర్ కు శంకుస్థాపన చేశారు అంతకుముందు ఈ ప్రాంత ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నామని గౌరవ శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన శాసనసభ్యుల వారు డీప్ బోరుకు ఈరోజు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా వార్డ్ లోని మహిళలు కొన్ని సమస్యలను గౌరవ శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడు స్పందించి కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు వార్డ్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ హైస్కూల్లో 2004-2005 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారుఅందరూహాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు నాటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిననాటి ఉపాధ్యాయులు అనివి లాషిణి,అయ్యల్ నాగేశ్వరరావు, సుబ్బయ్య, పోలయ్య, ఒద్దుల రవిశేఖర్ రెడ్డి, కందుల రవితేజ, వెంకటేశ్వర రెడ్డి, సుక్కూర్, గోవిందయ్య, వినోద్విజయసారథి, ప్రస్తుతప్రధానో పాధ్యాయులుసుధాకర్, స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి అయిదు సంవత్సరాలకి ఒకసారి పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకుసన్మానించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. 2004 -2005 తమ పూర్వపు విద్యార్థులను కలుసుకునే విధంగా కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈపాఠశాలలో గడిపిన ఆనందకరమైనక్షణాలు, మిగిలిన మధురానుభూతులు ఆత్మీయపలకరింపులు ఉపాధ్యాయుల వాత్సల్యం, మరుపురానివి..అజారామరణమైనవి ఒకరోజునిమరలా మనమిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి.. పాతజ్ఞాపకాలను నెమరువేసుకునే అపూర్వఅవకాశం ఈఆత్మీయ కలయిక. కుటుంబాలతోసహాపాల్గొని ఈరోజు నిమన జీవితాలలో మధురజ్ఞాపకంగా మిగిలిందని అన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పట్టణ ఎస్సై సైదుబాబు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దారవీడు మండలం గుండం చర్ల గ్రామానికి చెందిన గోరంట్ల శివరామ క్రిష్ణ రెడ్డి తండ్రి రాజేశ్వరరావు రెడ్డితో కలిసి బాలుడు మార్కాపురం పట్టణానికి వచ్చారు. స్థానిక వినోద్ హాస్పటల్ వద్దబాలుడుతప్పిపోయాడు.దీంతో బాలుడు తప్పిపోయాడని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానిక ఎస్సై సైదు బాబు ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి బాలుడిని పది నిమిషాల్లోనే కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో ఎస్సై సైదు బాబు, పోలీసులు సిబ్బందిని పట్టణ ప్రజలు అభినందించారు.

## ఆర్థిక స్వతంత్రంతో బతకాలి
### -ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను అభినందించిన ప్రిన్సిపాల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హెూదాతో సంబంధం లేకుండా, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఎన్ఎస్పిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్.యస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల జవహర్ నాలెడ్జ సెంటర్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. విద్యార్థినులు ఉద్యోగం చేస్తూ ఆర్థిక స్వతంత్రంతో బతికినప్పుడే నవ సమాజంలో విలువ ఉంటుందన్నారు. ఎల్ యం ఎస్ కార్పొరేట్ సర్వీసు ప్రైవేటు లిమిటెడ్ కి చెందిన హెచ్ ఆర్ మేనేజర్ కె. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఐ ఫోన్ తయారీలో టెస్టింగ్ అండ్ క్వాలిటీ అనలిస్టుగా ఎంపికయ్యే విద్యార్థులు హెూసూర్ లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. కేవలం మహిళలకు మాత్రమే ప్రవేశం ఉండే ఈ ఉద్యోగాల్లో మహిళలకు పెద్ద పీఠ వేస్తామన్నారు. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన 36మంది విజేతలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, జేకేసి కోఆర్డినేటర్ డాక్టర్ రవి నాయక్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రంగనా యకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్ష కు 619 మంది హాజరు: జిల్లా కలెక్టర్ డా"వెంకటేశ్వర్..!

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి)



జిల్లాలో సోమవారం నిర్వహించిన, ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు, ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను, 619 (67.95 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ,జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 619 అభ్యర్థులు హాజరయ్యారని, వెరసి మొత్తం 67.95 శాతం హాజరయ్యారని, 292 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా, తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

## అమరావతి పునఃప్రారంబోత్సవాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**ఏపీ ప్రజల హృదయాల్లో ఆశాజ్యోతిని వెలిగించిన ప్రధాని మోడీ. డాక్టర్ ఏలూరి వెల్లడి.**

ప్రజభూమి మార్కాపురం



మార్కాపురం అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుక ఒక సరికొత్త ఆద్యాయం అని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అమరావతిలో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ సభను ఉద్యేశించి ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతి పునఃప్రారంభ ఘట్టానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ఆశాజ్యోతిని వెలిగించారన్నారు. ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతం ప్రజల్ని హర్షాతిరేకంతో ముంచెత్తిందని,ఇది మన రాష్ట్రానికి చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందన్న నమ్మకం ప్రతి ఒక్కరిలో వెల్లివిరిసిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన లక్షలాది మంది ప్రజలు మోదీ పట్ల గల అభిమానాన్ని ప్రతిబింబించిదన్నారు. ఈ సందర్భంగా ప్రధాని అమరావతి భవన నిర్మాణ పనులను మళ్లీ ప్రారంభించడమే కాకుండా, అనేక అభివృధ్ది ప్రాజెక్టులకుశంకుస్థాపనలు చేశారని,ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచి విజయవంతం చేసిన ప్రజలందరికీ, ముఖ్యంగా బీజేపీ నేతలు, కార్యకర్తలకు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సంక్షోభంలో విద్యారంగం
### -పాఠశాలల అసంబద్ధ విధానాలపై ఏపీటీఎఫ్ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం ఆ ఉపాధ్యాయ సంఘం నాయకులు హిందూపురం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోనల్ కార్యదర్శి అంజనమూర్తి మాట్లాడుతూ, రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులు సహజ మరణం చెందేలా ప్రభుత్వాలు ప్రణాళిక రచిస్తున్నాయని, గత ప్రభుత్వం జీవో నెంబర్ 117 పేరు మీదుగా గ్రామీణ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తామనే అజెండాతో ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా చేసుకుని గెలుపొంది ప్రస్తుతం దీని రద్దు పేరు మీదుగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే విధానం కాని, విద్యారంగాన్ని సరి చేయకపోగా ఏమాత్రం శాస్త్రీయత హేతుబద్ధత లేనటువంటి అసంబద్ధమైన, అశాస్త్రీయమైన విద్యారంగాన్ని మరింత అతలాకుతలం చేసి పాఠశాల స్వరూపాలని రూపుమాపేందుకు కంకణం కట్టుకుందని ఆరోపించారు. పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ గురురాజారావు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన చర్యలకు, తీసుకున్న చర్యలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపిన మేరకు 5o5o2 విధానాన్ని కొనసాగించాలని, లేదంటే మార్పు జరిగేంత వరకూ నిరసన, ధర్నా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నాయకులు రవి శేఖర్ వ రా ట్లా డు తూ రా , ప్రభుత్వాలు మారినా విధానాలు మారడం లేదన్నారు. 12వ పిఆర్సీని జూలై 2023 నుండి అమలు చేయాలని, ఆలస్యమైన పరిస్థితులలో 30 శాతం మధ్యంతర భృతిని విడుదల చేయాలని, బకాయి పడ్డ మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, సమాంతర బోధన మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని, పాఠశాల పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 9వ తేదీన ధర్నా, 14వ తేదీన రాష్ట్ర రాజధానిలో ధర్నా కార్యక్రమం దశలవారీగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ నాయకులు నారాయణ స్వామి, హిందూపురం, పరిగి,లేపాక్షి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కృష్ణానాయక్, రామలింగ, ఫణికుమార్, ప్రభాకర్, ఇస్మాయిల్, రమేష్, వెంకట రామణప్ప, ముద్దనాగప్ప, ఆదినారాయణ, మహేష్, మోహన్ కుమార్ ,అంజనేయులు, షఫీవుల్లా, రామరెడ్డి, నరసింహ మూర్తి, వెంకటేష్ నాయక్, భాస్కర్,విజయ లక్ష్మి, గంగాధర్, మల్లికార్జున తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)



తిరుపతి లో ఈ నెల 8వ తేదీ జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. నగరంలోని భవాని నగర్ సర్కిల్ లో ఉన్న గీతం స్కూల్ లో 8వ తేది ఉదయం 8 గంటలకు జాబ్ మేళా ప్రారంభమౌతుందఅనిఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం శ్రీసిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలోని 16 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు మేళాలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ , ఐటిఐ,డిప్లమా లేక ఏదైనా డిగ్రీ, పీజీలో పాస్ అయిన యువతి, యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు %https://naipunyam.ap.gov.in/user- registration% లింక్ లో తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకోలేని వాళ్ళు ఆఫ్ లైన్ లోనూ రిజిస్టర్ చేసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఎస్వీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ రమణ, సురేష్,శ్రీగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పునరుద్ధరణ కార్యక్రమం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎమ్మెల్యే పులివర్తి నాని.**

ప్రజాభూమి, తిరుపతి రూరల్





తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కి,ఎమ్మెల్యే పులివర్తి నాని కి ఘన స్వాగతం పలికిన అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.

గాంధీపురం పంచాయతీలోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ వద్ద పంప్ హౌస్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే పులివర్తి నాని .

గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య ఉన్నా గత వైసిపి పాలకులు పట్టించు కోలేదన్న స్థానికులుకూటమి ప్రభుత్వం వచ్చిన నప్పటినుండి ప్రజా సమస్యలు తీరుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన స్థానికులుఎమ్మెల్యే చొరవతో ఆరు పంచాయతీలలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం.20 లక్షల రూపాయలతో.... 2లక్షల లీటర్ల త్రాగునీరు ట్యాంక్ ను మరమత్తులు చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే .ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తిరుపతి రూరల్ మండలం పరిధిలోని శ్రీనివాసపురం, పద్మావతిపురం, ఓటేరు, వేదాంతపురం, గాంధీపురం, అవిలాల పంచాయతీలలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వంకాదు......చేతల ప్రభుత్వం.గడిచిన ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం ప్రజల అవసరాలను పట్టించుకోకుండా... నాయకుల ధనార్జనే ధ్యేయంగా పాలించారన్న ఎమ్మెల్యే పులివర్తి నాని.తిరుపతి రూరల్ మండలం పరిధిలోని శ్రీనివాసపురం, పద్మావతిపురం, ఓటేరు, వేదాంతపురం, గాంధీపురం, అవిలాల పంచాయతీలలో గల పంచాయతీ నిధులను పూర్తిగా దుర్వినియోగం చేసిన గత వైసీపీ ప్రభుత్వ పాలకులు.ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లోని నీళ్లను కొళాయి తిప్పి బిందెలలో నీళ్లను పంచాయతీ మహిళలకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని .ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రామ్మోహన్, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, డి పి ఓ సుశీలదేవి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ ప్రతినిధులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్కీడ్రాప్స్ టీ అండ్ సమోసాస్ కేఫ్ ప్రారంభోత్సవం..!

### ముఖ్య అతిథులుగా ఎన్డీఏ కూటమినాయకులు

ప్రజాభూమి, చంద్రగిరి:





తిరుపతిలోని ఎం ఆర్ పల్లి లోని వైకుంఠపురం ఆర్చ్ వద్ద చంద్రగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు డి.వి .రమణ నూతనంగా లక్కీ డ్రాప్స్ టి అండ్ సమోసాస్ కేఫ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్డీఏ కూటమి నాయకులు హాజరవడం జరిగింది. ముందుగా భారతీయ జనతా పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడు,తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర పాలక అధ్యక్షులు శంకర్ నారాయణ(చిన్నబాబు),చంద్రగిరి జనసేన పార్టీ సీనియర్ నాయకులు గోపీనాథ్ రాయల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు లక్కీ డ్రాప్స్ టీ అండ్ సమోసాస్ కేఫ్ ఆహార పదార్థాలను రుచి చూడడం జరిగింది. అనంతరం కేఫ్ నిర్వాహకులు డి.వి.రమణకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677